
# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 28, జులై 2024 | 16 పేజీలు

## సాయినాధుడిని దర్శించుకున్న కలెక్టర్



2లో...

### ఘన స్వాగతం పలికిన ఆలయ కమిటి చైర్మన్

చింతపల్లి,27జూలై,ప్రభాతవార్త: ప్రతి ఒక్కరూ .దైవ చింతన కలిగి మానసిక ప్రశాంతత పొందాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. శనివారం నల్లగొండ జిల్లా చింతపల్లి మండల కేంద్రంలో కొలువై ఉన్న శ్రీ సాయి సన్నిధి దేవాలయాన్ని కుటుంబ సమేతంగా దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## ముగిసిన జవాన్ అంత్యక్రియలు

### హాలియాలో మహేష్ అంతిమయాత్ర

### హాజరైన అన్ని వర్గాల ప్రజలు

### స్వగ్రామం మదారిగూడెంలో వ్యవసాయ క్షేత్రంలో అంత్యక్రియలు

హాలియా, ప్రభాతవార్త జూలై 27: అస్సాం రాష్ట్రంలో విధి నిర్వహణలో అస్వస్థతకు గురై మృతి చెందిన జవాన్ ఈరేటి మహేష్ అంత్యక్రియలు శనివారం మదారిగూడెం గ్రామంలో ముగిశాయి. అంతకు ముందు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అంతిమయాత్రను హాలియా నుండి మదారిగూడెం వరకు కొనసాగింది. స్థానిక పోలీసులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ముందుగా మహేష్ మృతదేహాన్ని మిలటరీ అధికారులు ప్రత్యేక వాహనంలో హాలియాకు తీసుకువచ్చారు. హాలియా వాగు వంతెన వద్ద మహేష్ మృతదేహాన్ని చూసేందుకు అన్ని వర్గాల ప్రజలు, విద్యార్థులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

2లో...

# అందుబాటులో అత్యాధునిక చికిత్స




### ట్రామా కేర్ కేంద్రాల ఏర్పాటు

### ప్రమాద మరణాల సంఖ్యను తగ్గించేందుకు చర్యలు

### 24 గంటలు అందుబాటులో వైద్య సదుపాయం

2 లో..

ప్రభాతవార్త, సూర్యాపేట: హైదరాబాద్, విజయవాడ జాతీయ రహదారిని ఫోర్ వేగా చేసినప్పటికీ తరచుగా ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నుండి విజయవాడకు నిత్యం అనేక వాహనాలు ప్రయాణిస్తుంటాయి. రద్దీగా ఉండే జాతీయ రహదారిపై ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. నివారణ చర్యలు చేపడుతున్నప్పటికీ ఎక్కడో ఒకచోట వాహన చోదకుల కారణంగా ప్రమాదాలు చోటు చేసుకోక తప్పడం లేదు. ఫ్లైఓవర్ బ్రిడ్జిలు, అండర్పాస్‌లు నిర్మించినప్పటికీ, జాతీయ రహదారిపై పలు రకాల జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి.

## ధరణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




ప్రభాతవార్త, సూర్యాపేట: శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ సమావేశం మందిరం నందు పెండింగ్ ధరణి సమస్యల పరిష్కారంపై జిల్లా కలెక్టర్ ఆర్డీవోలు, తహసిల్దార్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్ లత, ఆర్డీవోలు సీహెచ్.సూర్యనారాయణ, డీ.శ్రీనివాసులు, వేణు మాధవ్ రావు, శ్యామ్ సుందర్ రెడ్డి, ఆంజనేయులు, సంఘమిత్ర హేమమాలి, తహసిల్దారులు, అధికారులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడి కేంద్రాలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

### - జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండాగే

భువనగిరి ప్రభాతవార్త: అంగన్వాడీ కేంద్రాల అప్ గ్రేడేషన్ పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కృష్ణవేణి, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వెంకటేశ్వర్లు, మిషన్ భగీరధ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కరుణాకర్‌లతో సమావేశమైయ్యారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓలు జ్యోత్స్న, చంద్రకళ, శైలజ, స్వరాజ్యం, రమ, సమీర తదితరులు ఉన్నారు.



# అందుబాటులో అత్యాధునిక చికిత్స

మొదటి పేజీ తరువాయి...

హైదరాబాదు నుండి విజయవాడకు 265 కిలోమీటర్ల వరకు దూరం ఉంటుంది. ఫోర్ వేగా విస్తరించిన తర్వాత వాహనాల రాకపోకల సంఖ్య మరింత పెరిగింది. రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జాతీయ రహదారిని సిక్స్ వేగా మార్చాలని కేంద్ర మంత్రులకు వినతి పత్రాలు అందజేశారు. కేంద్ర ప్రభుత్వం నిధులు కూడా కేటాయించింది. త్వరలో పనులు ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో 65 నెంబర్ జాతీయ రహదారిపై ట్రా మా కేర్ సెంటర్లను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదించగా నిర్మాణం పనులకు శ్రీకారం చుడుతున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలో జాతీయ రహదారిని కలిగి ఉన్నాయి. మూడు జిల్లాల గుండా 65వ నెంబర్ జాతీయ రహదారిని నిర్మించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ట్రా మా కేర్ సెంటర్లను ఏర్పాటు చేస్తే అత్యాధునిక చికిత్స అందుబాటులోకి రానుంది. ఈ క్రమంలోనే ట్రా మా కేంద్రాలను నిర్మించేందుకు ఉమనఓమడి జిల్లా పరిధిలోని జాతీయ రహదారులపై ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈనెల 8న కేతేపల్లి మండలం కొర్ల పహాడ్ వద్ద ట్రా మా కేర్ కేంద్రము నిర్మాణానికి రాష్ట్ర రోడ్లు అండ్ భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శంకుస్థాపన చేశారు. సాధ్యమైనంత తొందరలో చౌటుప్పల్ సమీపంలో కూడా ఈ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ సన్నాహాలు చేస్తుంది. గతంలో చౌటుప్పల్ సమీపంలో ట్రా మా కేర్ సెంటర్‌ను నిర్మించేందుకు స్థానికంగా ఉన్న దీవిస్ పరిశ్రమ ముందుకు వచ్చింది. 15 కోట్లతో బవనము మౌలిక వసతులకు ఖర్చు చేయనున్నట్లు ప్రతిపాదించారు. ఆ తర్వాత ప్రతిపాదన మధ్యలోనే నిలిచిపోయింది. ప్రస్తుతం జాతీయ రహదారులను జాతీయ రహదారుల ప్రాదికార సంస్థ నిర్వహిస్తుంది. వారే ఈ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం. ఐదు కోట్ల రూపాయలతో కేతేపల్లి మండలం కొర్లపహాడబ్ వద్ద ఏడిపి ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ముందుకొచ్చి ట్రా మా సెంటర్ నిర్మాణానికి సహకరించింది. 65వ నెంబర్ జాతీయ రహదారిపై ప్రమాదాలు జరిగినప్పుడు సకాలంలో చికిత్స అందకపోవడంతో మృత్యువాత పడుతున్నారు. ఈ నేపథ్యంలో ట్రా మా కేర్ సెంటర్‌లను ఏర్పాటు చేస్తే బాగుంటుందని నిర్ణయానికి వచ్చి చర్యలు తీసుకుంటున్నారు. ఈ సెంటర్లతో బాధితులకు వెంటనే చికిత్స అందుబాటులో ఉంటుంది. ప్రాణాలను కాపాడుకునే అవకాశం కలుగుతుంది. అందుకే ట్రా మా సెంటర్‌లను ఏర్పాటు చేసేందుకు సిద్ధమయ్యారు. ఆధునిక చికిత్స అందుబాటులోకి వస్తుందని అభిప్రాయపడుతున్నారు. ఆర్థోపెడిక్, సర్జన్, అనస్తీ షియా, అత్యవసర వైద్య నిపుణులు 24 గంటలు ఉంటారు. వెంటిలేటర్లతో కూడిన ఐసియూ, డయాల్ సిస్కేంద్రం, ఎండో ట్రేకియా ట్యూబ్ లాంటి పరికరాలు ఉంటాయి. ప్రమాదాల సమయాల్లో కీలకంగా పని చేసే రక్తనిధి సైతం ఈ కేంద్రాలకు కేంద్రం మంజూరు చేస్తుంది. ఈ ట్రా మా కేంద్రాలను ఏర్పాటు చేస్తే జాతీయ రహదారులపై జరుగుతున్న మరణాలను తగ్గించవచ్చు. మరణాల శాతాన్ని తగ్గించేందుకే ఈ కేర్ సెంటర్‌లను ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వము చర్యలు తీసుకుంటుంది. జాతీయ, రాష్ట్ర రహదారులను అనుసంధానం చేస్తున్న పట్టణాల్లో నీ వైద్యశాలల్లో ఈ కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రత్యేక భవనాలను ఏర్పాటు చేసి సిబ్బందిని కూడా అందుబాటులో ఉంచుతారు. చౌటుప్పల్ ఏరియా ఆసుపత్రితో పాటు బీబీనగర్ ఎయిమ్స్, నల్లగొండ, సూర్యాపేట వైద్య కళాశాలలు, మిర్యాలగూడ, కోదాడ ఆసుపత్రిలో ఈ కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. కార్పొరేట్ కంపెనీలు, సిఎస్ఆర్ కింద ట్రా మా కేర్ కేంద్రాలను నిర్మించేందుకు ముందుకు రావడంతో బాధితులకు సకాలంలో చికిత్స అందుతుంది. ఏది ఏమైనాప్పటికీ 65 నెంబర్ జాతీయ రహదారిపై ప్రమాదాలు నివారణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని రకాల చర్యలను తీసుకుంటుంది.

# ముగిసిన జవాన్ అంత్యక్రియలు





మొదటి పేజీ తరువాయి...

స్థానిక పోలీసులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ముందుగా మహేష్ మృతదేహాన్ని మిలిటరీ అధికారులు ప్రత్యేక వాహనంలో హాలియాకు తీసుకువచ్చారు. హాలియా వాగు వంతెన వద్ద మహేష్ మృతదేహానికి అన్ని వర్గాల ప్రజలు విద్యార్థులు పెద్ద ఎత్తున చేరుకొని యాత్రకు స్వాగతం పలికారు. ప్రధాన రహదారి గుండా నిర్వహించిన అంతిమయాత్రకు ప్రజలు అత్యంత శోకసంద్ర హృదయాలతో మహేష్ మృతదేహానికి నివాళులర్పించారు. హాలియా ప్రధాన సెంటర్‌లో మహేష్ మృతి పట్ల పోలీసులు మిలిటరీ అధికారులు ప్రజా సంఘాలు, రాజకీయ నాయకులు, విద్యార్థులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం అంతిమయాత్ర స్వగ్రామం మదారిగూడెం గ్రామానికి చేరుకుంది. అనంతరం వ్యవసాయ క్షేత్రంలో అర్మీ అధికారులు, ఎన్‌సీసీ అధికారులు సంప్రదాయబద్ధంగా మహేష్ మృతదేహాంపై జాతీయ జెండాను ఉంచి గాడ్ అఫ్ అనర్ నిర్వహించారు. అనంతరం జాతీయ పథకాన్ని తొలగించారు. అంత్యక్రియలకు తరలివచ్చిన నాయకులు, ప్రముఖులుః అస్సాంలోని దబీర్‌ఘాట్ ప్రాంతంలో భద్రత విధుల్లో ఉంటూ అనారోగ్యానికి గురై మృతి చెందిన మహేష్‌కు నియోజకవర్గానికి చెందిన పలు పార్టీల నాయకులు ప్రముఖులు హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌లు అంత్యక్రియల్లో పాల్గొని మహేష్ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి తల్లితండ్రులను ఓదర్చారు. అంత్యక్రియల్లో పాల్గొన్న వారికి అమీర్ అలీ పౌండేషన్, మైనార్టీ నాయకులు బాబుద్దీన్ బృందం అధ్వర్యంలో మినరల్ వాటర్ బాటిల్స్‌లను అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వారిలో మున్సిపాల్‌చైర్‌పర్సన్ గౌరవ సలహాదారులు యడవల్లి నరేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మువ్వా అరుణ్‌కుమార్, బీజేపీ నాయకులు రిక్కల ఇంద్రసేనారెడ్డి, చెన్ను వెంకట్‌నారాయణరెడ్డి, గౌని రాజారమేష్‌యాదవ్; పిల్లి అంజనేయులు, వర్ర వెంకట్‌రెడ్డి, నల్లగొండ సుధాకర్, ప్రసాద్‌నాయక్, శ్రీనివాస్, ముత్యాలు, కలసాని చంద్రశేఖర్, కుందూరు రాజేందర్‌రెడ్డి, రిక్కల కొండారెడ్డి, రామకృష్ణారెడ్డి, రిక్కల సుధాకర్‌రెడ్డి, పోషం శ్రీనివాస్‌గౌడ్, అవుల పురుషోత్తం, అల్లి పెద్దిరాజు, జూపల్లి శ్రీనివాస్, సాగర్ ప్రసాద్, సైదులు, సతీస్‌రెడ్డి, వినయ్‌రెడ్డి, మల్లీఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.





# సాయినాధుడిని దర్శించుకున్న కలెక్టర్

మొదటి పేజీ తరువాయి...





ఆలయ వేద పండితులు మంత్రోచ్ఛరణలతో స్వాగతం పలుకగా, ఆలయ కమిటి చైర్మన్ మంచికంటి ధనుంజయ పుష్పగుఛ్చాన్ని అందించి ,శాలువాతో ఘనంగా సన్మానించి బాబా చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెండో షిర్డీగా పిలువబడుతున్న చింతపల్లి శ్రీ సాయినాధుడి ఆలయాన్ని రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు దర్శించుకోవడం ఎంతో సంతోషకరమమైన విషయమన్నారు. తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆయన సాయిబాబాను కోరుకున్నట్లు తెలిపారు. మానవ సమాజం మనుగడలో అనునిత్యం ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొంటున్న మనిషి ప్రశాంతంగా లేకపోవడానికి కారణం ఆధ్యాత్మిక చింతన లేకపోవడమేనని ఇలాంటి దేవాలయాలను దర్శించుకున్నట్లయితే ఎంతో మానసిక ప్రశాంతత పొందవచ్చన్నారు. నల్లగొండ జిల్లాలోని ఆహ్లాదకరమైన మన చింతపల్లి మండల కేంద్రంలో సాక్షాత్తు శ్రీ షిరిడి సాయాబాబానే ఇక్కడ కొలువై ఉన్నాడని, ప్రతి ఒక్కరికీ అనిపిస్తుందని అన్నారు. ఎన్నో కష్టాలు నష్టాలు ఎదురైనప్పటికీ ఈ దైవ సన్నిధిలో ఒక గంట సేపు సేదతీరినట్లయితే ప్రతి మనిషికి మనశ్శాంతి కలుగుతుందని అన్నారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఆర్డీవో విజయకుమార్, ఆలయ కమిటి చైర్మన్ మంచికంటి ధనుంజయ, ఆలయ కమిటి సభ్యులు కుంభం పుల్లారెడ్డి, కొమిరెడ్డి వెంకటయ్య, వూరె కృష్ణయ్య, చింతపల్లి మాజి సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, ఎంపిటిసి సదానందం, తదితరులు పాల్గొన్నారు.

## సీపీఆర్‌పై అందరికీ

# అవగాహన ఉండాలి

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** సీపీఆర్‌పై అందరికి అవగాహన కల్గియిండాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. సీపీఆర్ జిల్లా సమీకృత కార్యాలయంలో అన్ని శాఖల అధికారులుకు శనివారం అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీపీఆర్‌పై అవగాహనతో విలువైన ప్రాణాలు కాపాడవచ్చని వివరించారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అందరికి సిపిఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించే ప్రయత్నంలో భాగంగా ఆరోగ్య శాఖ అధ్వర్యంలో శిక్షణ నిర్వహించ డం జరుగుతుందని తెలిపారు. ఒక వ్యక్తికి అకస్మాత్తుగా కార్డియాక్ అరెస్ట్ అయినప్పుడు వారికి సిపిఆర్ చేసినట్లుయితే వారిని ప్రమాదం నుండి కాపాడగలు గామని అన్నారు. ఇది లేకపోవడం వలన మరణాలు సంభవిస్తున్నాయి సిపిఆర్ ట్రైనింగ్ సడన్ కార్డియాక్ అరెస్టు అయినప్పుడు ప్రథమ చికిత్స అందిం చాలన్నారు. ప్రతి ఉద్యోగికి శిక్షణ అవసరం ఉందని తద్వారా ప్రాణాలు కాపాడ వచ్చు అని తెలిపారు. 108 అంబులెన్స్ కు సమాచారం వాహనం వచ్చే వరకు సిపిఆర్ చేస్తూ ఊపిరి అందిస్తే ప్రాణం కాపాడొచ్చని అన్నారు. ప్రతి మండల కేంద్రంలో ప్రజలకు సిబ్బంది అధికా రలకు శిక్షణ పొందిన ట్రైనర్లతో కార్యక్రమాలు నిర్వహించనున్న ట్లు తెలిపారు. శిక్షణ కార్య క్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వసంత రావు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్నారు. డిప్యూటి డిఎంహెచ్ వో రాజగోపాల్, ప్రోగాం ఆఫీసర్ ఉమాదేవి, అదికారులు పాల్గొన్నారు.



# ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన మహిళను కాపాడిన నల్లగొండ జిల్లా పోలీసులు

– సకాలంలో స్పందించి మహిళా ప్రాణాలు కాపాడిన అధికారులను, సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

*కొండమల్లేపల్లి, జూలై 27 ప్రభాతవార్త:*

కొండమల్లేపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని అంగోతు తండాకి చెందిన నందు శ్రీనివాసులు భార్య భర్తలు మధ్య జరిగిన చిన్న గొడవకు మనస్థాపం చెంది ఇంట్లో ఉన్న ఫ్యానుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు యత్నించింది. వెంటనే గమనించిన భర్త తన మోటార్ సైకిల్ పైన ఆసుపత్రికి తీసుకెళ్లుతున్న క్రమంలో కొత్తబావి గేటు వద్ద కొండమల్లేపల్లి ఎస్ఐ రామ్మూర్తి సిబ్బంది మజీద్, రాము, ప్రవీణ్, మల్లికార్జున్‌లు వాహనాలను తనిఖీ చేస్తున్న వారికి జరిగిన విషయం చెప్పగా వెంటనే సమయస్ఫూర్తితో స్పందించి బాధితురాలిని పోలీస్ వాహనంలో దేవరకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడారు. ప్రస్తుతం మహిళా పరిస్థితి నిలకడగా ఉన్నదని వైద్యులు వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ చిన్న చిన్న గొడవలకు క్షణికావేశంలో ఆత్మహత్యలు చేసుకుంటే వారి మీద ఆధారపడి చిన్న పిల్లలు వారి కుటుంబ సభ్యులు పరిస్థితులు ఆగం అవుతాయని, జీవితంలో కష్టసుఖాలు సాధారణం అని వాటిని అధిగమించి నిలబడి జీవించాలని అన్నారు. కావున ఇలాంటి నిర్ణయాలు ఎవరు కూడా



తీసుకోకూడదని అన్నారు. ఈ సందర్భంగా సకాలంలో సమయస్ఫూర్తితో స్పందించి మహిళా ప్రాణాలు కాపాడిన కొండమల్లేపల్లి సీఐ ధనంజయ్య, ఎస్ఐ రామ్మూర్తి, సిబ్బంది మజీద్, రాము, ప్రవీణ్, మల్లికార్జున్‌లు జిల్లా ఎస్పీ తన కార్యాలయంలో అభినందిచారు.

## నిరుపేద కుటుంబానికి చేయూత

*కొండమల్లేపల్లి, జూలై 27 ప్రభాతవార్త:*



రిషీ సంస్కృతి విద్యా కేంద్ర బెంగళూరు సంస్థ ఆధ్వర్యంలో మండల పరిధిలోని కొత్తబావి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి మేమున్నామంటూ చేయుతగా నిలబడ్డారు. ఇటీవల తల్లిదండ్రులు చనిపోయిన దోమల పార్వతమ్మ, పావని, వెంకటమ్మలకు మూడు నెలలు సరిపడా నిత్యావసర సరుకులు, 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని వెంకటమ్మకు ఒక సైకిల్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎస్ఐ టీచర్స్ మాట్లాడుతూ ఇలాంటి కుటుంబాలను ఆదుకునేందుకు ఆర్థికంగా బలంగా స్థిరంగా మంచి మనస్సు ఉన్న వారు ముందుకు రావాలని సూచించారు. మానవసేవే మాధవ సేవ అని ఈ సందర్భంగా సూచించారు. మా శ్రీ శ్రీ రిషి ప్రభాకర్ గురువు ఆశీర్వాదం, గాయత్రీ మాత ఆశీర్వాదం ఎల్లవేళలా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో దాతలు కొండమల్లేపల్లి ప్రెస్ వేల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏరుకొండ రాము, అలుగుబెల్లి నాగార్జునరెడ్డి, గాయత్రీ పరివార్ వింజమూరి చంద్రమౌళి, వింజమూరి సత్యనారాయణ, జగదీష్, అలుగుల సాల్‌రెడ్డి, పల్ల తిరుపతిరెడ్డి, నారబోయిన యాదగిరి, ఆర్కె, రవీందర్‌రెడ్డి, బొడ్డుపల్లి దనమ్మ, దూదిమెట్ల యాదగిరి, కుందారపు సాయి, మహేందర్, రమేష్, కాట్ల కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. కొత్తబావి మాజీ ఎంపీటీసీ పిల్లి రామస్వామి, పిల్లి కృష్ణ, జబ్బు యాదగిరి తదితరులు ఉన్నారు.

## అట్టాహాసంగా ట్రినిటీ విద్యా సంస్థల ఆధ్వర్యంలో బోనాల మహోత్సవ వేడుకలు

*చౌటుప్పల్, జూలై 27 ప్రభాతవార్త*



ప్రకృతి సమతుల్యతకు ప్రతీక అయిన ఆషాడ బోనాలను పురస్కరించుకుని చౌటుప్పల్‌లోని ట్రినిటీ విద్యా సంస్థల ఆద్వరయంలో బోనాల మహోత్సవ వేడుకలను శనివారం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఉజ్జిని మంజుల మాట్లాడుతూ విద్యా సంస్థ ఇలాంటి తెలంగాణ సాంప్రదాయ పండుగలను



నిర్వహించడం వల్ల విద్యార్థులకు ఆషాడ మాసంలో వచ్చే సూక్ష్మజీవుల వల్ల కలుగు ఇబ్బందులను నివారించడానికి పసుపు యాంటీ బయోటిక్‌గా వాడుతారన్నారు. అది శరీరానికి రాసుకోవడం వల్ల సూక్ష్మజీవుల నిర్మూలన కలుగుతుందన్నారు. ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన వందలాది మంది విద్యార్థినీలు పెద్ద సంఖ్యలో బోనాలను తయారు చేసుకుంటూ పట్టణ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ట్రస్టు మండల అధ్యక్షురాలు వెన్‌రెడి సంధ్య, కౌన్సిలర్లు కాసర్ల మంజుల, బొడిగె అరుణ, విజయలక్ష్మి, పోలోజు శ్రీధర్‌బాబు, రామాలయం అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి, విద్యా సంస్థల చైర్మన్ కెవిబి.కృష్ణారావు, ఉపాధ్యాయునీలు తదితరులు పాల్గొన్నారు.

## బాలికలు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలి

**చౌటుప్పల్, జూలై 27 ప్రభాతవార్త** బాలికలు విద్యలోనే కాకుండా అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా మహిళా సాధికారత కేంద్ర మిషన్ కో-ఆర్డినేటర్ హర్ష అన్నారు. జిల్లా మహిళా శిశు వికలాంగుల వయో వృద్దుల శాఖ ఆద్వర్యంలో శనివారం స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో బేటి బచావో.. బేటీ పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీడా వస్తువులను పాఠశాల స్పెషల్ ఆఫీసర్ కంది భవానీతో కలిసి విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భార్గవి, మనీషా, సుమలత, పుష్ప, పాఠశాల విద్యార్థులు, సిబ్బంది తదితరులున్నారు.



## సీజనల్ వ్యాధుల నివారణ చర్యలు

**నడిగూడెం,జూలై07,ప్రభాతవార్త :** గ్రామాల్లో సీజనల్ వ్యాదుల నివారణకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ప్రధానంగా గుంటల్లో నిలువ ఉన్న నీటిని తొలగిస్తున్నారు. దోమకాటుకు ప్రజలు జ్వరాల భారిన పడుతుండ డంతో దోమల నివారణ మందులను గ్రామాల వీధుల్లో పిచికారి చేస్తున్నారు. పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేకాధికారులు దోమల నివారణ మందులను దగ్గరుండి పిచికారి చేయిస్తున్నారు. మురుగు కాలువలను శుభ్రం చేయిస్తున్నారు. త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది గ్రామాల్లో ఉచిత వైద్యశిభిరాలను నిర్వహించి పరీక్షలు చేపట్టి ఉచితంగా మందులను అందజేస్తున్నారు. వైద్యసిబ్బంది గ్రామాలలో అందుబాటులో ఉండి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఎంపీడీవో సయ్యద్‌ఇమామ్, ఎంపీవో దుర్గాప్రసాద్, అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

## నేరాలు-దారుణాలు

## లక్షల విలువైన గుట్కా ప్యాకెట్లు స్వాధీనం

*మోతె,27జూలై,ప్రభాతవార్త:*



ప్రభుత్వం నిషేధిత గుట్కా ప్యాకెట్‌లు అక్రమంగా తరలిస్తుండగా పట్టుబడిన ఘటన మండలంలోని మామిళ్లగూడెం టోల్‌ప్లాజా వద్ద శనివారం చోటు చేసుకుంది. ఎస్ఐ యాదవేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం జిల్లాకు చెందిన చింట నాగరాజు హైద్రాబాద్‌లోని బేగం బజార్‌లో రూ.6 లక్షల 99 వేల విలువ గల 30 బస్తాల అంబర్ ప్యాకెట్‌లు ,5 బస్తాల విమల్,ఒక బస్తా జరదా ప్యాకెట్ బస్తాలను ఖమ్మం తరలిస్తుండగా వాహనాల తనిఖీలలో భాగంగా పట్టుబడినట్లు ఎస్ఐ తెలిపారు. చింటూ నాగరాజుపై కేసు నమోదు చేఇస దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## సెంట్రింగ్ సామాన్ దొంగతనం చేసిన వ్యక్తి అరెస్టు, రిమాండ్

*కొండమల్లేపల్లి, జూలై 27 ప్రభాతవార్త:*




కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలో సీఐ ధనుంజయ ఆధ్వర్యంలో ఎస్ఐ రామ్మూర్తి వారి సిబ్బందితో కలిసి శనివారం మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో వాహనాలను తనిఖీ చేస్తుండగా మిర్యాలగూడ వైపు నుంచి సెంట్రింగ్ బాక్సులతో కూడిన ఆటో ట్రాలీ అతివేగంగా వస్తుండగా పోలీసులు అనుమానంతో ఆపడానికి ప్రయత్నం చేయగా ఆటో డ్రైవర్ వడ్త్యా చిన్న నివాసం సింగరేణి కాలనీ సైదాబాద్ తప్పించుకోవడానికి ప్రయత్నం చేయడంతో ఎస్ఐ రామ్మూర్తి, పోలీస్ వెంబడించి పట్టుబడి చేసి పోలీసు స్టేషన్‌కు తరలించి విచారించగా సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన వేలిముద్రలను సరిచూడగా అతను గతంలో అలవాటు పడి నేరస్తుడిగా గుర్తించి విచారించగా అతని వద్ద నుండి సుమారుగా రూ.1,50,000 విలువ చేసే సెంట్రింగ్ సామాను, ఆటో ట్రాలిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడంతో పాటు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగింది. ఇట్టి కేసును చేధించిన సీఐ ధనుంజయ , ఎస్ఐ రామ్మూర్తి, హెడ్ కానిస్టేబుల్ జగన్, కానిస్టేబుల్ రాము, భాస్కర్, హేమనాయక్, హోంగార్డు మల్లికార్జున్‌లను డీఎస్పీ దేవరకొండ గిరిబాబు అభినందించారు.

## ఎల్ఐసి ప్రీమియంపై 18 శాతం జిఎస్‌టిని రద్దు చేయాలి : రఘు

**చౌటుప్పల్, జూలై 27 ప్రభాతవార్త**

ఎల్ఐసి ప్రీమియంపైన 18 శాతం జిఎస్‌టిని రద్దు చేయాలని ఐసిఈయు సికింద్రాబాద్ జనరల్ సెక్రటరీ రఘు డిమాండ్ చేశారు. ఎల్ఐసి చౌటుప్పల్ బ్రాంచ్ ఐసిఈయు సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా




ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. చౌటుప్పల్ ఐసిఈయు నూతన అధ్యక్షునిగా అన్నెబోయిన రమేష్, సెక్రటరీగా జి. భాస్కర్ రాజు, కోశాధికారిగా వి.శ్రీలక్ష్మి, ఉపాధ్యక్షునిగా ఎస్.మధుసూదన్, జూనియర్ సెక్రటరీలుగా విడిఎల్.కామేశ్వరీ, డి.రాములు ఎన్నికయ్యారు. ఇసి సభ్యులుగా ఎం.హేమలత, టి.శ్రీదేవి, జి.అశోక్‌కుమార్, డిసి సభ్యులుగా ఎం.గణేష్, మహిళా సబ్ కం.సభ్యులు ఎం.అరుణ తదితరులు ఎన్నికయ్యారు.

# జర్నలిస్టుల సంక్షేమం కోసం సొసైటీ ఏర్పాటు

**కోదాడ ప్రభాతవార్త:**

యూనియన్‌లకు రాజకీయాలకు సంబంధం లేకుండా అక్రిడిటేషన్ కలిగిన జర్నలిస్టుల సంక్షేమం కోసం జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ఏర్పాటు చేయడం జరిగిందని కోదాడ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు కారింగుల అంజన్ గౌడ్ పేర్కొన్నారు. శనిఆరం స్థానిక డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన హౌసింగ్ సొసైటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొట్టమొదటగా కోదాడలోనే జర్నలిస్ట్ హైసింగ్ సొసైటీని ఏర్పాటు చేశామన్నారు. సొసైటీలోని సభ్యులందరికీ ప్రెస్ యూనియన్‌లకు, రాజకీయాలకు సంబంధం లేకుండా ప్రయోజనాలు అందుతాయి అన్నారు. గత పది సంవత్సరాలుగా జర్నలిస్టులకు ఇండ్ల పట్టాలు ఇప్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం తమకు ఇచ్చిన హామీని నెరవేర్చలేక పోయిందన్నారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం తమ సమస్యను పరిష్కరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సొసైటీ ప్రధాన కార్యదర్శి వంగవీటి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు పడిశాల రఘు,



డైరెక్టర్లు సైదులు, రాంబాబు, మల్లికార్జున్, లక్ష్మణ్, సీనియర్ జర్నలిస్ట్ హరి కిషన్, జర్నలిస్టులు షేక్ నజీర్, తంగళ్ళపల్లి లక్ష్మణ్, శ్రీకాంత్, గోపాల్, శ్రీను, గోపి, నరేష్, సురేష్, వెంకట్ నారాయణ, శేఖర్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

కోదాడ



వార్త

## యువత అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకోవాలి

**కోదాడ ప్రభాతవార్త:**

శనివారం ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా విజయీభవ ట్రస్ట్, స్వర్ణ భారతి ట్రస్ట్, ఇరుకుళ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీ పార్క్‌లో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారత దేశ శాస్త్ర సాంకేతిక రంగాలకు విశిష్ట సేవలు అందించి దేశం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహానీయుడు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అని పేర్కొన్నారు. నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకొని వారు చూపిన బాటలో నడవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో గాదంశెట్టి శ్రీనివాసరావు, ఇరుకుళ్ల చెన్న కేశవరావు, యాద



సుధాకర్, పుల్లకాండం సాంబశివరావు, గుడుగుంట్ల సాయి, పైడిమర్రి రామారావు, జగిని ప్రసాద్, రాయపూడి వెంకటనారాయణ, వెంపటి వెంకటేశ్వరరావు, రవి తదితరులు పాల్గొన్నారు.

## మహాధర్నా విజయవంతానికి ప్రచారం

**నడిగూడెం,జూలై07,ప్రభాతవార్త :**



ఎమ్మార్పీఎస్ ఏబీసీడీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించేందుకు పార్లమెంట్ లో బిల్లు ప్రవేశపెట్టాలని ఆగష్టు 9న ఢిల్లీలో నిర్వహించే మాదిగల మహాధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ శనివారం మండలంలోని వివిధ గ్రామాలలో ఆ సంఘ నాయకులు ప్రచారం నిర్వహించారు. కరపత్రాలు, వాల్‌పోస్టర్‌లను విడుదల చేశారు. కోదాడ నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ బాణాల అబ్రహం మాట్లాడుతూ .. మాదిగల సమగ్ర అభివృద్ధి చెందాలంటే గ్రామగ్రామాన ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని బలోపేతం చేయాలన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును వెంటనే చేపట్టాలన్నారు. ఎన్నికల ముందు కేంద్ర ప్రభుత్వం ఎమ్మార్పీఎస్ నాయకులకు ఇచ్చిన హామీని అమలు చేయడంలో విఫలమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు గురవయ్య, శ్రీను, వినోద్, వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

## నడిగూడెం తహసిల్దార్ సరిత

**నడిగూడెం,జూలై07,ప్రభాతవార్త :**



నడిగూడెం తహసిల్దార్‌గా వీ.సరిత శనివారం బాధ్యతలు చేపట్టారు. నాగర్‌కర్నూల్ జిల్లా అమరాబాద్ మండలం నుంచి బదిలీపై ఆమె ఇక్కడికి వచ్చారు. నడిగూడెంలో తహసిల్దార్‌గా పనిచేస్తున్న హేమమాలిని సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నూతనంగా బాధ్యతలు చేపట్టిన సరిత పేర్కొన్నారు. రైతులు ఏ సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని అన్నారు. కార్యాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించి పలు సూచనలు ఇచ్చారు. ధరఖాస్తులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు.

## ఛలో హైద్రాబాద్‌ను విజయవంతం చేయాలి


**నడిగూడెం,జూలై07,ప్రభాతవార్త :**

పంచాయతీ కార్మికుల సర్వీసును క్రమబద్ధీకరించాలని, పెండింగ్‌లో ఉన్న వేతనాలను చెల్లించాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ఈ నెల 30న జరపతలపెట్టిన ఛలో హైద్రాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల సీఐటీయూ కన్వీనర్ మల్లెల వెంకన్న కోరారు. పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. గత ప్రభుత్వం కూడా సమస్యలు పరిష్కరించకపోవడంతో కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి నెలకు రూ.30వేలు వేతనం ఇవ్వాలని కోరారు. పనిభారంతో పారిశుద్ధ్య కార్మికులు గ్రామాల్లో నానా అవస్థలు పడుతున్నారని అన్నారు. ఛలో హైద్రాబాద్ కార్యక్రమానికి కార్మికులంతా తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు.

## శాంతిభద్రతలు పరిరక్షణ కృషి

**-ప్రవీణ్ కుమార్**

**మునగాల ప్రభాతవార్త:** శాంతిభద్రతల పరిరక్షణ కృషి చేస్తానని ఎస్ఐ ప్రవీణ్ కుమార్ అన్నారు. శనివారం మునగాల పోలీస్ స్టేషన్‌లో నూతన ఎస్ఐగా పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమస్యాత్మక గ్రామాలపై దృష్టిసరించి మండలంలో ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు తగిన జాగ్రత్తలు తీసుకునేందుకు ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. గతంలో సూర్యాపేట షీ టీంలో పనిచేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చినట్లు చెప్పారు.



## మధ్యాహ్నం భోజన కార్మికులకు కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలి

**కోదాడ ప్రభాతవార్త:**




మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి చెరుకు ఏకలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం సమావేశంలో పాల్గొని ఆమె మాట్లాడారు. సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 5వ తేదీ నుండి మధ్యాహ్న భోజనం వండబోమని తెలిపారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కోశాధికారి కోటగిరి వెంకట్ నారాయణ, సిఐటియు టౌన్ కార్యదర్శి ఎం.ముత్యాలు, మధ్యాహ్న భోజన సంఘం టౌన్ అధ్యక్షురాలు గురజాల తిరుపతమ్మ, వెంకటరమణ, సుజాత, రామానుజమ రమణ, కుసుమ బుజ్జి, సావిత్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**మునగాల ప్రభాతవార్త:**



మండల పరిధిలోని తాడ్వాయి గ్రామానికి చెందిన జిల్లెపల్లి కిరణ్ ప్రమాదవశాత్తు గాయపడటంతో సీఎం సహాయనిధిగా మంజూరైన రూ.16,500 చెక్కును కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు కొలిశెట్టి బుచ్చి పాపయ్య చెక్కుని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదవారిని ఆపదలో ఆదుకునేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ ఉపకరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మునగాల మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జిల్లపల్లి వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, మాతంగి వెంకన్న, జిల్లేపల్లి బాలకృష్ణ, మాతంగి విజయ్, మాతంగి అంజి, కోట వెంకన్న, జిల్లేపల్లి వినయ్, కోట ప్రవీణ్, గురు ప్రసాద్, పాపయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఛలో హైదరాబాద్ విజయవంతం చేయాలి

**మునగాల ప్రభాతవార్త:**



గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 30న ఛలో హైదరాబాద్ కార్యక్రమం జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం గ్రామపంచాయతీ కార్మికులకు పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని నేలమరి గ్రామ పంచాయతీ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు మామిడి వెంకన్న, రాంపంగు సుందరయ్య, బచ్చలకూర నాగేంద్ర, పార్వతి, యంగలి పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీపీఆర్ చేసే విధానంపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

## -జడ్పీ సీఈవో అనిల్‌కుమార్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : హఠాత్తుగా గుండెపోటు సంభవించడంతో ఆకస్మికంగా ఎంతో విలువైన ప్రాణాలు కోల్పోతున్నారని, అలాంటి వారికి సీపీఆర్ చేసి రక్షించవచ్చని జడ్పీ సీఈవో అనిల్‌కుమార్ తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ హరీష్‌రాజ్ ఆధ్వర్యంలో వైద్యసిబ్బందికి సీపీఆర్ విధానంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమానికి హాజరైన ప్రతీ ఒక్కరికి సీపీఆర్ విధానంపై వైద్యులచే శిక్షణ ఇప్పించారు. అనంతరం జడ్పీ సీఈవో



మాట్లాడుతూ హఠాత్తుగా గుండెపోటు రావడంతో పడిపోయిన వారికి సీపీఆర్ ప్రాథమిక చికిత్సలా పనిచేస్తుందని, ప్రాణాలను రక్షించిన వారవుతారన్నారు. అందుకోసం సీపీఆర్ విధానంను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకపోవాలని, ఆసక్తి ఉన్నవారికి అవగాహన పరచాలన్నారు. అనంతరం దగ్గరలో ఉన్న ఆస్పత్రికి తరలించి పూర్తిస్థాయిలో వైద్యచికిత్స అందించడంద్వారా విలువైన ప్రాణాలను రక్షించడంతోపాటు ప్రాణదాతగా నిలుస్తారన్నారు. డాక్టర్లు, ఆశ కార్యకర్తలకు సీపీఆర్ విధానంపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి వినోద్‌కుమార్, డాక్టర్లు, వైద్యసిబ్బంది, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రభాతవార్త కన్నాయిగూడెం

కన్నాయిగూడెం మండలంలోని ప్రజలు,అధికారులు గోదావరి వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలని ములుగు కలెక్టర్ టిఎస్ ధివాకర అన్నారు.వర్షల కారణంగా మండలంలో కంతనపల్లి ,ఏటూర్ మధ్య ఉధృతంగా ప్రవాహిస్తున్నా కంతనపల్లి వాగును కలెక్టర్ పరిశీలించారు.వాగు వరద ఉధృతి తగ్గిన తర్వాత వాహనాల రాక పోకలుకొనసాగించాలని అధికారులకు,ప్రయాణికులకు సూచించారు.మరో రెండు రోజులు వర్షలు కురియనున్నా కారణంగామండలంలోని ప్రజలు,అధికారులు జాగ్రతగా ఉండాలని అన్నారు.అలాగే మండల ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండాలని అన్నారు.అలాగే మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామనికి చెందిన వరద భాధితులను లక్ష్మీపురంలో పునారవాస తరలించి తగిన వసతులు ఏర్పాటు చేసామని మండల ప్రత్యేక అధికారి వెంకటనారాయణ తెలిపారు.

# నిధుల దుర్వినియోగంపై డీఎల్‌పీఓ విచారణ

రఘునాథపల్లి, జూలై 27 ప్రభాతవార్త :



మండలకేంద్రంలోని గ్రామపంచాయతీలో నిధుల దుర్వినియోగం జరిగాయని స్థానికులు ఇచ్చిన పిర్యాదు మేరుకు డీఎల్‌పీఓ పార్థసారథి శనివారం విచారణ చేపట్టారు. గ్రామానికిచెందిన ఠాకూర్ జ్ఞానేష్, మొగుళ్లపల్లి సంతోష్, శాడ శ్రీనివాస్ ముఖ్యమంత్రి ప్రజాదర్బార్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు గ్రామపంచాయతీని ఆయన సందర్శించారు. ఈసందర్భంగా ఫిర్యాదులో పేర్కొన్న నిధుల దుర్వినియోగం, అక్రమ నిర్మాణాలు, నకిలీ బిల్లులు పాల్పడిన విషయంపై పూర్తిస్థాయిలో ఆరాతీసి పంచాయతీ రికార్డులను పరిశీలించి అసంతృప్తి వ్యక్తంచేశారు. గ్రామ తాజా మాజీ సర్పంచ్ పోకల శివకుమార్ గ్రామపంచాయతీలో అక్రమాలు జరగలేదని, పాలనపరంగా మాత్రమే నిధులను ఖర్చుచేశానని తెలుపుతూ గతంలో అధికారులు విచారణ చేపట్టిన పత్రాలను డీఎల్‌పీఓకు అందించారు. పన్నెండు అంశాలతో కూడిన ఫిర్యాదులు తన దృష్టికి వచ్చాయని, నిధుల దుర్వినియోగంపై ఖచ్చితమైన సమాచారం కావాలని, మూడురోజుల్లో విచారణ మళ్లీ చేపడుతానని స్పెషల్ ఆఫీసర్ రాజేందర్, ఎంపీఓ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి కవితకు సూచించారు.

# సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

పాలకుర్తి, జూలై 27 ప్రభాతవార్త :

పాలకుర్తి మండల సేవాలాల్ సేన కమిటీ ఆధ్వర్యంలో సేవాలాల్ సేన రాష్ట్ర సభను జయప్రదం చేయాలని కోరుతూ రాజీవ్ చౌరస్తాలో శనివారం కరపత్రాలను విడుదల చేశారు. సేవాలాల్ సేన మండల అధ్యక్షుడు భూక్య ప్రవీణ్‌నాయక్, సేవాలాల్ విద్యార్థిని సేన జిల్లా కార్యదర్శి లావుడ్య అనిల్‌చౌహాన్ మాట్లాడుతూ సేవాలాల్ సేన త్రిసభ్య కమిటీ ఆదేశానుసారం ఆగస్టు 9వ తేదీన బాబుజగ్జీవన్‌రామ్ భవన్ సరూర్‌నగర్‌లో జరగబోయే ప్రపంచ ఆదివాసి గిరిజన దినోత్సవ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాల్సిందిగా సేవాలాల్ సేన సైనికులకు, అనుబంధ సంఘ నాయకులకు, మేధావులకు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన ప్రతీ హామీలను వెంటనే అమలుచేయాలని కోరుతూ గిరిజన లంబాడీలకు అన్నిరంగాలలో సముచిత స్థానం కల్పించాలని డిమాండ్‌చేశారు. నూతనంగా ఏర్పడ్డ తండా గ్రామపంచాయతీలను రెవెన్యూ పంచాయతీలుగా గుర్తించి తండా అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేయాలని, పంచాయతీ పరిధిలో అన్ని శాఖల ఉద్యోగాలు గిరిజనులచే భర్తీచేయాలని, మైదాన ప్రాంత గిరిజనులకోసం ప్రతీ జిల్లా కేంద్రంలో ఐటీడీఏ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కునుసోతు భిక్షపతి, బానోతు రఘునాయక్, కునుసోతు హుస్సేన్, జాటోతు బాలాజీ, ముడావత్ సోమేష్, ముడావత్ శ్రీకాంత్, బానోతు శ్రీధర్, ముడావత్ ప్రవీణ్ పాల్గొన్నారు.



# బురదమయమైన రోడ్డుపై నాట్లువేసి నిరసన

తరిగొప్పుల, జూలై 27 ప్రభాతవార్త :



భారతీయ జనతా యువమోర్చమండల అధ్యక్షుడు జంగా వీరకుమార్ ఆధ్వర్యంలో బురదరోడ్డుపై వరినాట్లు వేస్తూ శనివారం నిరసన వ్యక్తంచేశారు. ఈసందర్భంగా జంగా వీరకుమార్ మాట్లాడుతూ మండలకేంద్రం నుంచి అంకుశాపూర్ వెళ్లే రోడ్డు మార్గం గుంతలమయంగా ఉన్నదని, దీనికి తోడు వర్షాకాలం కావడంతో రోడ్డు బురదమయంగా మారి వాహనదారులకు, వ్యవసాయ పొలాలకు వెళ్లే రైతులకు, బడిపిల్లలకు ఇబ్బందికరంగా ఉందని, బురద రోడ్డుపై ప్రయాణీకులు జారిపడి ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రజలు పలుమార్లు అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకునే వారే కరువయ్యారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు చోద్యం చూడకుండా రోడ్డు బాగుచేసి సమస్యను పరిష్కరించాలని కోరారు. బీజేవైఎం ఉపాధ్యక్షుడు పెద్దబోయిన రాజుయాదవ్, బూత్ అధ్యక్షుడు బి.శ్రీకాంత్, కొన్నెరాజు, అనిల్, రామ్‌బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

# సోషల్‌మీడియా కోఆర్డినేటర్లకు దిశా నిర్దేశం చేసిన ఝాన్సీరెడ్డి

దేవరుప్పుల, జూలై 27 ప్రభాతవార్త :



దేవరుప్పుల మండలకేంద్రంలో మండల కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో శనివారం మండలపార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో నిర్వహించిన సోషల్‌మీడియా సమావేశంలో ముఖ్య అతిథిగా పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సోషల్ మీడియా ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలను ప్రజలకు నిత్యం తెలియచేయాలని ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా పనిచేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో బడుగు బలహీనవర్గాలకు పెద్దపీట వేసిందని, భూమిలేని రైతు కూలీలకు ప్రతియేటా 12వేల రూపాయలు ఇస్తుందని, రైతులకు రెండు లక్షల రునమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్‌పార్టీకి దక్కుతుందన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో మరింత ఉత్సాహంతో పనిచేయాలన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, కాంగ్రెస్‌పార్టీ సీనియర్ ముఖ్యనాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీపై జిల్లావ్యవసాయాధికారి రైతులతో ముఖాముఖి

రఘునాథపల్లి, జూలై 27 ప్రభాతవార్త :



మండలంలోని శ్రీమన్నారాయణపురం గ్రామానికి శనివారం జనగామ జిల్లా వ్యవసాయాధికారి వినోద్‌కుమార్ సందర్శించి గ్రామంలోని రైతులను కలిసి రుణమాఫీ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో పంటల సాగు విధానం తెలుసుకుని పలు సలహాలు సూచనలు ఇచ్చారు. రైతులు ఎరువుల కొనుగోలు చేసేటప్పుడు ఖచ్చితంగా ఆధార్‌కార్డు తీసుకెళ్లాలని సూచించారు. ఎరువులకు ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఈఓ సుస్మిత, రైతులు మాచర్ల శ్రీనివాస్, కొమురజి, రాంనర్సయ్య, భిక్షపతి, యాదగిరి, సిద్దిరెడ్డి మహేందర్‌రెడ్డి, వీరస్వామి, భాస్కర్, శ్రీను, సత్తయ్య, బీరయ్య రైతులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంపై కాంగ్రెస్ ప్రభుత్వం సవతితల్లి ప్రేమ

బచ్చన్నపేట, జూలై 27 ప్రభాతవార్త :

రాష్ట్ర బడ్జెట్‌లో జనగామ నియోజకవర్గంపై సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని బీజేపీ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప ఆరోపించారు. శనివారం మండలకేంద్రంలో బీజేపీ నాయకులు బీరప్ప విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లో జనగామ నియోజకవర్గానికి కానీ జిల్లాకు కానీ ఇచ్చిన నిధులు ఏమీలేవని, జనగామ ప్రాంత నిరుద్యోగ యువత ఇండస్ట్రియల్ కారిడార్ వస్తుందని ఆశించారన్నారు. పరిశ్రమల స్థాపనకు అన్నివనరులు ఉన్న జనగామ జిల్లాను విస్మరించడం ఇక్కడి నాయకుల చేతకాని తనానికి నిదర్శనం అన్నారు. జనగామను పర్యాటకంగా పారిశ్రామికంగా అభివృద్ధి చేయాల్సి ఉన్నాకూడా పట్టించుకున్న పాపాన పోలేదని, ఇక్కడి స్థానిక ఎమ్మెల్యేకు హైదరాబాద్‌లోని తన ఆస్తులపై ప్రేమ ఉంది కానీ ఇక్కడి ప్రజలపై ప్రేమలేదన్నారు. కాంగ్రెస్, టీఆర్‌ఎస్ ఆధిపత్య రాజకీయ పోరువలన జనగామ ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. కేంద్ర బడ్జెట్‌లో ఏమిచ్చిందని మాట్లాడుతున్న వారు వాస్తవ విషయాలను తెలుసుకుని మాట్లాడాలన్నారు. గుండుసున్న ఇచ్చిందని మాట్లాడుతున్న విలువ 1,50,000కోట్లకు ఉంటుందని, గ్రామాలలో ఉపాధి హామీ పైసలు, గ్రామ, పట్టణాల్లో ఇందిరమ్మ ఇళ్లలో ఉన్న ఆవాస్‌యోజన, పేద ప్రజలకు ఆయుష్మాన్‌భారత్‌కార్డు ద్వారా పదిలక్షల ఉచిత వైద్యం, రాష్ట్రం జరుగుతున్న జాతీయ రహదారుల నిర్మాణం, సమ్మక్కసారలమ్మ పేరుమీద గిరిజన యూనివర్శిటీ, పంటనష్టపరిహారాలు, బీమా యోజన, సడక్‌యోజన నిధులు, గ్రామాల అభివృద్ధికోసం ప్రతినెల కేంద్ర ప్రభుత్వ నిధులు ఉన్నాయన్నారు. ఈరోజు గ్రామాలు కానీ పట్టణాలు కానీ అభివృద్ధి చెందాయంటే కేంద్ర ఆర్థికసంస్థ నరేంద్ర మోడీఇచ్చే పైసలతోనే అనే విషయాన్ని మరవద్దన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు చిమ్ముల నరేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు పెండెం నాగేష్, సందెలరాము, సద్దిసోమిరెడ్డి, జూకంటి గణేష్, ఎస్సీమోర్చ సురేష్, రాంబాబు, నరేష్, సాయి, తేజ పాల్గొన్నారు.






## ఉపాధ్యాయకుడిగా మారిన తహసీల్దార్

**చందంపేట,27జూలై,ప్రభాతవార్త:** చందంపేట మండల కేంద్రంలో ఉన్న కస్తూరిబా పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని శనివారం చందంపేట తహసీల్దార్ శ్రీనివాస్ ఉపాధ్యాయుడిగా మారి విద్యార్థు లకు పాఠాలు బోధించారు. అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో ప్రతి విద్యార్థి ఇంగ్లీష్‌పై గట్టి పట్టు సాధించా లన్నారు. విద్యార్థి సంస్కరణ కూడా అలవర్చుకోవాలన్నారు.ఇంగ్లీష్ బాషపట్ల అభిమానం కలిగి ఉండాలని అన్నారురు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవడం మన బాధ్యత అని విద్యార్థులకు సూచించారు.విద్యార్థులకు ప్రేరణ కలిగేలా ఉపాధ్యాయునిగా వ్యవహరించి ఇంగ్లీష్ వర్ణమాలతోపాటు వివిద



పలు అంశాలపై విద్యార్థులకు బోధించారు. విద్యార్థులు భావి జీవితంలో భావిభారత పౌరులుగా ఎదగడానికి ప్రాథమిక విద్య సమయంలో నేర్చుకున్న అంశాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన అన్నారు. ఆయన విద్యాబోధన చూసి విద్యార్థినిలు అబ్బురపడ్డారు. తహసీల్దార్ ఉపాధ్యాయునిగా మాఇ విద్యార్థినిలకు పాఠాలకు చెప్పినందుకు పలువురు తహసీల్దార్‌ను ప్రశంసించారు.

## క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయాలని వినతి

**చింతపల్లి,27జూలై,ప్రభాతవార్త:**



చింతపల్లి మండల కేంద్రంలో క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయాలని కోరుతూ ఎంసిసి క్రికెట్ యూత్ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి శనివారం వినతి పత్రం అందజేశారు.మండల కేంద్రంలో వందల సంఖ్యలో యువకులు క్రీడాప్రాంగణం లేక క్రీడలకు దూరమై మత్తు పదార్థాలకు అలవాటై వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ,మండల కేంద్రంలో క్రీడా ప్రాంగణం ఉన్నట్లయితే క్రికెట్,వాలీబాల్,తదితర ఆటలతో పాటు పోలీస్,ఆర్మీ ఈవెంట్‌లకు రన్నింగ్ ప్రాక్టీస్ చేసుకునేలా ఉపయోగపడుతుందని ,మండల కేంద్రంలో క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయాలని గ్రామ యువకులు వినతి పత్రంలో కోరారు.కలెక్టర్ అందకు సానుకూలంగా స్పందించి ప్రభుత్వ స్థలం ఉంటే సర్వే జరిపించి క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంసిఇస క్రికెట్ యూత్ సభ్యులు మోర వెంకటరమణ,గోవిందు ప్రసాద్,గోవిందు శివ,గజ్జ అభినవ్,ఎండి ఫయాజ్, పాల్వాయి కార్తీక్,ఎల్లంకి రాజు, బొడ్డు శివ,తదితరులు పాల్గొన్నారు.

## గుంటుజు చంద్రయ్యచారికి జోహార్లు అర్పించిన ..సిపిఎం నాయకులు

**చండూరుగ్రట్టుప్పల,27జూలై,ప్రభాతవార్త:** గట్టుప్పల్ గ్రామానికి చెందిన సిపిఎం సానుభూతిపరుడు గుంటుజు చంద్రయ్యచారి(96) వృద్ధాప్యంతో శనివారం మృతి చెందగా,సిపిఎం నాయకులు ఆయన మృతదేహాన్ని సందర్శించి జోహార్లు అర్పించారు.నాటి రజాకార్లకు,దొరలకు వ్యతిరేకంగా చంద్రయ్యచారి పోరాటంలో పాల్గొంటూ కమ్యూనిస్టు సానుభూతిపరుడుగా పని చేశారని సిపిఎం నల్లగొండ జిల్లా సెక్రటేరియట్ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. చంద్రయ్య ఆశయ సాధనకోసం కంకణ బద్ధులై ప్రజా పోరాటాలు చేయాలన్నారు.నివాళులర్పించినవారిలో సిపిఎం సీనియర్ నాయకులు ఎండి రబ్బాని,సిపిఎం గట్టుప్పల మండల కమిటి సభ్యులు కర్నాటి సుధాకర్,



మండల కమిటి సభ్యులు ఖమ్మం రాములు,నాయకులు కర్నాటి వెంకటేశం, పెదగాని నరసింహ,పసుపుల చెన్నయ్య, కర్నాటి యాదయ్య, ముసుకు బుచ్చిరెడ్డి, తదితరులు ఉన్నారు.

## ఇంటింటి జ్వరం సర్వే

**చండూరు,27జూలై,ప్రభాతవార్త:**



వర్షాకాలంలో వాతావరణ మార్పులతో విష జ్వరాలు ,అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉంటడంతో చండూరు మున్సిపాలిటీ పరిధిలో 1వ వార్డు ఆఫీసర్ వి.పూర్ణచందర్‌రావు, ఆశావర్కలు,ఆర్‌పితో కలిసి శనివారం ఇంటింటి జ్వర సర్వే నిర్వహించారు.దోమలు వ్యాప్తి చెందకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,నీటి నిల్వలు ఉండకుండా చూడాలని, విషజ్వరాలు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్లు కె.జ్యోతి,ఆర్‌పి వరలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

## నాంపల్లి ఎస్ఐగా శోభన్‌బాబు బాధ్యతల స్వీకరణ

**నాంపల్లి,27జూలై,ప్రభాతవార్త:** నాంపల్లి నూతన ఎస్ఐగా దేవరకొండ ఎస్‌హెచ్‌ఓ ఎస్ఐగా పని చేస్తున్న మొగుళ్ల శోభన్‌బాబు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన ఎస్ఐ లచ్చిరెడ్డి ఎస్పీ ఆఫీస్‌కు అటాచ్ చేశారు. బదిలీలో భాగంగా ఆయన స్థానంలో శోభన్‌బాబు బాధ్యతలు చేపట్టారు.



## న్యూకిడ్స్ పాఠశాలలో గ్రీన్ డే కార్యక్రమం

**హాలియా, ప్రభాతవార్త జూలై 27:** హాలియా మున్సిపాలిటీలని న్యూకిడ్స్ పాఠశాలలో గ్రీన్ డే కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థు లంతా గ్రీన్ దుస్తులను దరించి అలరించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి మొక్కలను నాటారు. ఈసందర్భంగా పాఠశాల డైరెక్టర్ మనాది రవీందర్ మాట్లాడుతూ మొక్కల పెంపకం యొక్క అవశ్యకతను వివరించారు. మొక్కలను పెంచడం, రక్షించడం వల్ల మనకు కావాల్సినకాయలు, పండ్లతో పాటు ఔషద మొక్కల వల్ల మానవాళికి ఎంతో మేలుజరుగుతుందన్నారు. ప్రతి సంవత్సరం ప్రతి విద్యార్థి ఒక మొక్కను తప్పక నాటాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు మనాది శ్రీలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## కృష్ణవేణి పాఠశాలలో బోనాల వేడుకలు

**హాలియా, ప్రభాతవార్త జూలై 27:**



హాలియా మున్సిపాలిటీలోని కృష్ణవేణి పాఠశాలలో అషాడమాసం సందర్భంగా బోనాల పండుగను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల విద్యార్థులు సంప్రదాయ దుస్తులతో అమ్మవారికి బోనంను సమర్పించారు. విద్యార్థులు పోతురాజుల వేషధారణలో అందరిని అలరించారు. అనంతరం ఏర్పాటు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు నృత్యాలు చేసి పలువురిని అలరించారు. కార్యక్రమలో పాఠశాల చైర్మన్ నిమ్మల లక్ష్మారెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి వరద ఉధృతిని పరిశీలించిన జిల్లా ఎస్పీ

**ఏటూర్‌నాగారం, జూలై 27, ప్రభాతవార్త:**



రామన్నగూడెం పుష్కరఘాట్ వద్ద గోదావరి వరద ఉధృతిని శనివారం ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామన్నగూడెం పుస్కర ఘాట్ వద్ద గోదావరి ఉరద ఉధృతి రెండవ ( పమాద హెచర్చరికను దాటి ప్రవహిస్తున్నందున పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరద ముంపుకు లోతట్టు ప్రాంత ప్రజలకు ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలకు పోలీస్‌శాఖపై మనో ధైర్యాన్ని కల్పించాలని సూచించారు. ఇప్పటికే వాగులు పొంగిపొర్లుతున్నాయని, రాకపోకలు నిలిచిపోయిన మార్గాలలో బారికేడ్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ శివమ్ ఉపాధ్యాయ,సిఐ శ్రీనివాస్, ఎస్ఐ తాజుద్దీన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## జాతీయ వినియోగదారుల హక్కుల కమీషన్ చైర్మన్‌గా అంజయ్య గౌడ్

**చిట్యాల రూరల్, జులై 27, ప్రభాతవార్త:** జాతీయ వినియోగదారుల హక్కుల కమీషన్ నల్లగొండ జిల్లా చైర్మన్‌గా చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన బొడిగె అంజయ్య గౌడ్ నియమితులయ్యారు. శనివారం తెలంగాణ సారస్వత పరిషత్ హైదరాబాద్‌లో జరిగిన అంతర్జాతీయ ప్రతినిధులతో సమావేశంలో ఆ సంఘం జాతీయ చైర్మన్ ఎంవిఎల్ నాగేశ్వర్‌రావు, తెలంగాణ రాష్ట్ర చైర్మన్ నల్లమాస శ్రీకాంత్‌లు ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అంజయ్య గౌడ్ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో వస్తువులు కొనుగోలు చేసే విషయంలో వస్తువుల నాణ్యతా ప్రమాణాలు తెలియక ఎంతో మంది మోసపోతున్నారని అన్నారు. వినియోగదారులు ఎవరూ మోసపోకుండా జిల్లా వ్యాప్తంగా వినియోగదారుల హక్కుల కమీషన్ గురించి తెలియజేసేలా అవగాహన



కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఎవరైనా మోసపోతే వినియోగదారుల రక్షణ చట్టాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర చైర్మన్ నల్లమాస శ్రీకాంత్‌లతో పాటు పలువురికి కృతజ్ఞతలు తెలిపారు.

## టిపిసిసి ప్రచార కమిటి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా మల్లేష్ గౌడ్

*చిట్యాల రూరల్, జులై 27, ప్రభాతవార్త:*



చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన బత్తుల మల్లేష్ గౌడ్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి (టిపిసిసి) ప్రచార కమిటి కార్యవర్గ సభ్యుడిగా నియమితు లయ్యారు. ఈ మేరకు టిపిసిసి ప్రచార కమిటి చైర్మన్, మాజీ ఎంపి మధుయాస్కీ గౌడ్ నియామక ఉత్తర్వులను శనివారం హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మల్లేస్ గౌడ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ బలోపేతం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ, అభివృద్ధి గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని చెప్పారు. తన నియామకానికి సహకరించిన మంత్రికోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిలతో పాటు పార్టీనాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## కిష్టమ్మ కుటుంబానికి ఆర్థిక చేయూత

*చిట్యాల రూరల్, జులై 27, ప్రభాతవార్త:*



చిట్యాల మండలంలోని పిట్టంపల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో ఆయాగా విధులు నిర్వహిస్తున్న మేడి కిష్టమ్మ తీవ్ర జ్వరంతో పాటు గుండెపోటుతో శుక్రవారం రాత్రి మృతి చెందింది. శనివారం విషయం తెలుసుకున్న ఐసిడిఎస్ సెక్టార్ సూపర్వైజర్ పారిజాత మండలంలోని పలువురు అంగన్వాడీ టీచర్లు, ఆయాలతో కలిసి ఆ గ్రామంలోని మృతురాలి నివాసానికి వెళ్ళి కిష్టమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. అనంతరం అంత్యక్రియలు నిమిత్తం ఐసిడిఎస్ ద్వారా పంపించిన రూ.10వేలు నగదును ఆమె మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు.

## కోమటిరెడ్డిపై హరీష్‌రావు వాఖ్యలు చేయడం శోచనీయం;

### కాంగ్రేస్ నాయకులు శేఖర్‌గౌడ్



**రామన్నపేట, జూలై27 ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్ర సాదనకోసం మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా వదిలేసిన ప్రస్తుత రాష్ట్ర రోడ్డుభవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని ఉద్దేశించి బీఆరెస్ ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అంసెంబ్లీలో అనుచిత వ్యాఖ్యలు చేయడం శోచనీయమని డి.సి.సి మాజీ ప్రధాన కార్యదర్శి తాటిపాముల శేఖర్‌గౌడ్ ఆక్షేపించారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో యువత భావోద్వేగాలను రెచ్చగొట్టి వారి ఆత్మహత్యలకు కారణమైన హరీష్‌రావు కోమటిరెడ్డిని విమర్శించే అర్హత లేదని హితవు పలికారు. కాంగ్రేస్ ప్రజాపాలనకు వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక హరీష్‌రావు ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తూ తెలంగాణ సమాజాన్ని తప్పుతోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ సమాజానికి కోమటిరెడ్డి అభిమానులకు హరీష్‌రావు భేషరుతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. హరీష్‌రావును ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎక్కడా అడుగు పెట్టనివ్వబోమని హెచ్చరించారు.

## గుర్తింపు పొందిన ఫైనాన్స్ ద్వారానే ఆర్థిక అవసరాలను తీర్చుకోవాలి

*నార్కట్‌పల్లి, జులై 27 ప్రభాతవార్త*



గుర్తింపు పొందిన ఫైనాన్స్ ద్వారానే ప్రజలు తమ ఆర్థిక అవసరాలను తీర్చుకోవాలి కానీ దళారులను, గుర్తింపు లేని వారిని నమ్మి మోసపోవద్దని నార్కట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన మూథూట్ ఫైనాన్స్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ మరియు పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జెరిపోతుల భరత్ , మాజి సర్పంచ్‌లు , ఉపసర్పంచ్‌లు మాదగోని నర్సింహ్మా, జక్కల పరమేశ్, నాయకులు ప్రజ్ఞాపురం సత్యనారాయణ, బొడిగె స్వామి గౌడ్, ఐతరాజు వెంకన్న, నకిరేకంటి సతీష్, మేడి నవీన్, గూడూరు లింగారెడ్డి, బొప్పాని జాని, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బేబి బచావో.. బేటీ పడావో వేడుకలు

**సంస్థాన్‌నారాయణపురం, జూలై27 ప్రభాతవార్త** సంస్థాన్‌నారాయణపురంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో శనివారం జిల్లా మహిళా శిశు, వికలాంగుల వయో వృద్దుల శాఖ ఆధ్వర్యంలో బేటి బచావో.. బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా క్రీడా వస్తువులు, సానిటరీ ప్యాడ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా సాధికారత కేంద్రం మిషన్ కో-ఆర్డినేటర్ హర్ష మాట్లాడుతూ చదువుతో పాటు ఆడ పిల్లలను ఆటా పాటల్లోనూ ముందు ఉంచాలన్నారు. లింగ వివక్షత లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలన్నారు. ఆపద సమయాల్లో 181,1098లకు ఫోన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భార్గవి, మనీషా, సుమలత, పుష్ప, ప్రత్యేక అధికారిని శివరంజని, సిబ్బంది తదితరులున్నారు.



## వాటర్ క్యాన్ల పంపిణీ

*చిట్యాల, జులై 27, ప్రభాతవార్త:*



మాజీ జెడ్పిటిసి చిట్యాల మున్సిపల్ 1వ వార్డు కౌన్సిలర్ శేపూరి రవీందర్ పుట్టినరోజు సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి ఇంటికి ఒక క్యాను అందజేశారు. శనివారం మున్సిపాలిటీలోని 2వ వార్డు ఆయుబు నగర్‌లో క్యాన్‌లను వార్డు ప్రజలకు అందజేశారు. ప్రతి ఒక్క వార్డు చొప్పున క్యాన్లను పంపిణీ చేస్తానని కౌన్సిలర్ రవీందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య, 2వ వార్డు పార్టీ ఇంచార్జి కోనేటి ఎల్లయ్య, ఆగు అశోక్, ఇరుగదిండ్ల గణేష్, రావుల వెంకన్న, మందడి జనార్ధన్‌రెడ్డి, కంభంపాటి నరసింహ, ఎస్‌కె. లతీఫ్, కోనేటి సాయిరాం, గోగికారి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## బాదిత కుటుంబానికి రాజిరెడ్డి 10వేల ఆర్థిక సహాయం

*రామన్నపేట, జూలై27 ప్రభాతవార్త*



మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన మిర్యాల రామకృష్ణ ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందగా కాంగ్రేస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట్రాజిరెడ్డి శనివారం బాదిత కుటుంబాన్ని పరామర్శించి రామకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళుర్పించారు. అనంతరం ఆ కుటుంబ సభ్యులకు 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆయన వెంట నాయకులు జినుకల ప్రభాకర్, పున్న జగన్‌మోహన్, గుత్తా నర్సిరెడ్డి పాల్గొన్నారు.

## విద్యార్ధులకు వ్యక్తిత్వ వికాస తరగతులు

*నార్కట్‌పల్లి, జులై 27 ప్రభాతవార్త*

విద్యార్ధులు ఇష్టపడి చదివితేనే ఉన్నత శిఖరాలకు చేరుకోగలరని ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్, మోటివేషనల్ స్పీకర్ గూడూరు అంజిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని తొండల్‌వాయి, నక్కలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు త్రికరణ శుద్ధిగా చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని విద్యార్ధులకు సూచించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు దేవపాల రామ్మూర్తి, ఉపాధ్యాయులు బాల్ రెడ్డి, యాదగిరి, సైదయ్య, రజిత, రమాదేవి, యాదయ్య, వెంకటాచారి, లలిత తదితర ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్ధులు పాల్గొన్నారు.



# ఎరువుల లభ్యతపై అందోళన చెందవద్దు

## డిఎఓ శ్రవణ్‌కుమార్

మిర్యాలగూడ, జూలై 27 ప్రభాతవార్త

నాగార్జునసాగర్ అయకట్టు అయకట్టేతర ప్రాంతాల్లో బోర్లు, బావుల కింద వానకాలం సీజన్ వరినాట్లు ప్రారంభమయ్యాయని,ఎరువుల లభ్యతపై రైతులు ఎలాంటిఅందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా వ్యవసాయాధికారి పాల్వాయి శ్రవణ్‌కుమార్ అన్నారు. జిల్లా పాలనాధికారి



శనివారం వ్యవసాయశాఖ, మార్క్‌ఫెడ్‌శాఖఅధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశం అనంతరం మిర్యాలగూడలోని పలు గోడౌన్లను మార్క్‌ఫెడ్, వ్యవసాయశాఖ అధికారులతో కలిసి పరిశీలించి ఎరువుల నిల్వలనుతనిఖీ చేశారు. అనంతరం స్థానిక రైతువేదికలో అయాశాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో అయన మాట్లాడుతూ ప్రస్తుతం కరుస్తున్న వర్షాల నేపథ్యంలోవరినాట్లు ఊపందుకున్నాయని రైతుల డిమాండ్‌కు అనుగుణంగా సప్లయ్ ఉండాలని, ఎరువులను కృత్రిమ కొరత



సృష్టించకుండా గరిష్ట ధరలకే విక్రయించాలన్నారు. రిటైల్, హోసేల్ డీలర్లు ఎరువుల నిల్వలు ధరల పట్టికను ప్రదర్శించాలన్నారు. అదే విధంగా మండలంలో అమలువుతున్న రైతురుణమాఫి, రైతు భీమా అమలును సమీక్షించారు. రైతు రుణ మాఫీపై వస్తున్న ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించి పక్కాగా పంటల సాగు నమోదు వివరాలను, రెన్యువల్స్ పై తగు సూచన చేశారు. వ్యవసాయ విస్తరణఅధికారులకు రైతులకు అందుబాటులో ఉండి సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ వ్యవసాయ సహాయ సంచాలకులు పోరెడ్డి నాగమణి, మార్క్‌ఫెడ్‌శాఖ డిఎం జ్యోతి, ఎఓ గుర్రం సరిత,వ్యవసయ విస్తరణ ాధికారులు అజ్మీరా సైదులునాయక్, రమేష్, షఫీ, హిమబిందు, స్వప్నరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మికి తప్పని నిధుల కొరత

## -లబ్ధిదారులు తప్పని నిరీక్షణలు

భువనగిరి ప్రభాతవార్త:

కళ్యాణ లక్ష్మి పథకానికి నిధుల కొరత వెంటాడుతుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిలువ నీడలేని నిరుపేద కుటుంబాలు పెండ్లి చేసే సందర్భంలో ప్రభుత్వం కొంత చేతను అందించాలని బృహత్కర లక్ష్యముతో షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి పథకానికి శ్రీకారం చుట్టింది. ఆశయంతో మంచిదైనప్పటికీ క్షేత్రస్థాయిలో పెళ్లిళ్ల చేసుకొని పిల్లలకు జన్మనిచ్చిన లబ్ధిదారులకు మాత్రం కాసుల కొరతతో కళ్యాణ లక్ష్మి ఆర్థిక సాయం దరి చేరని పరిస్థితి యాదాద్రి జిల్లాలో కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. గత ఏడాదికాలంగా అనేకమంది లబ్ధిదారులు కళ్యాణ లక్ష్మి ఆర్థిక సాయం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతూనే ఉన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 412 మంది లబ్ధిదారుల దరఖాస్తులు నిధుల కొరతతో ఆర్డీవో స్థాయిలో పెండింగ్‌లో ఉన్నట్లు తెలుస్తుంది. ఇది ఇలా ఉండగా తహసిల్దార్ కార్యాలయం పరిధిలో మరికొంత మంది లబ్ధిదారుల దరఖాస్తులు పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. కాగా అడ్డగూడూరు మండలంలో 61 మంది, ఆలేరు మండలంలో 42 మంది ఆత్మకూరు మండలంలో నలుగురు భువనగిరి మండలంలో 80 మంది, బిబినగర్ మండలంలో 26 మంది, బొమ్మలరామవరం మండలంలో 12 మంది, గుండాల మండలంలో 33 మంది, మోటకొండూరు మండలంలో 33 మంది, మోత్కూరు మండలంలో 534 మంది, రాజాపేట మండలంలో 32 మంది, తుర్కపల్లి మండలంలో 19 మంది, యాదగిరిగుట్ట మండలంలో 8 మంది చొప్పున కళ్యాణ లక్ష్మి లబ్ధిదారుల దరఖాస్తులు ఆర్డీవో స్థాయిలో నిధుల కొరతతో పెండింగ్‌లో ఉన్నట్లు విశ్వసియంగా తెలిసింది. వాస్తవంగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం కింద పెళ్లి చేసుకున్న కుటుంబాలకు లక్ష నూట పదహారు రూపాయల చొప్పున ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందేది. ఇటీవల ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన కొంతమంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి పథకం కింద చెక్కులు అందిన సాధి ముబారక్, వెనకబడిన కేటగిరీలకు చెందిన లబ్ధిదారులకు మాత్రం గత సంవత్సరం కాలంగా కళ్యాణ లక్ష్మి చెక్కులు నిలిచిపోయాయి.

# భూనిర్వాసితులపై ప్రభుత్వం మొండి వైఖరి వీడాలి

వలిగొండ ప్రభాతవార్త:

2013 భూసేకరణ చట్ట ప్రకారం బహిరంగ మార్కెట్ విలువ ఆధారంగా మూడు రేట్లు పరిహారం ఇవ్వాలని ఆర్డీవోను సీపీఎం నాయకులు, రైతులు అడ్డగించారు. శనివారం సీపీఎం పోరుబాటలో భాగంగా మండల వ్యాప్తంగా నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఎం చేపట్టిన ధర్నా కార్యక్రమం కొనసాగుతుండగా పరిష్కారం కోసం సీపీఎం చేపట్టిన ధర్నా కార్యక్రమం కొనసాగుతుండగా గౌరెల్లి-భద్రాచలం భూనిర్వాసితులతో స్థానిక రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరైన ఆర్డీవోను సీపీఎం నాయకులు రైతులతో కలిసి అడ్డుకున్నారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను నిలువునా ముంచే ఈ చర్యలను వెంటనే మానుకోవాలని, స్థానిక ఎమ్మెల్యే, ఎంపీలు నిర్వాసితుల పక్షాన నిలబడాలని డిమాండ్ చేశారు.




అదేవిధంగా మండల వ్యాప్తంగా నెలకొన్న స్థానిక సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో నాగిరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనల ప్రకారం భూ నిర్వాసితులకు నష్టపరిహారం అందిస్తామని ఒకవేళ ప్రభుత్వం అందిస్తున్న నష్టపరిహారం సరిపోకుంటే ప్రభుత్వానికి వినతిపత్రం అందించాలని కానీ అధికారులను అడ్డుకోవడం విధులకు ఆటంకం కలిగించవద్దని సూచించారు. ప్రభుత్వ అధికారలును అడ్డగిస్తే శిక్ష అర్హులౌతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులుమద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, మెరుగు వెంకటేశం, చీర్క శ్రీశైలం రెడ్డి, కలకూరి రామచందర్, సీపీఎం మండల కమిటీ సభ్యులు కొండే కిష్టయ్య, వాకిటి వెంకటరెడ్డి, బుగ్గ చంద్రమౌళి, దుబ్బ లింగం, కవిడే సురేష్, కల్కూరి ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

మఠంపల్లి జూలై 27 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శా స్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్య లు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### వార్తా కథనానికి స్పందన

# కార్మికుల సమస్యలను గాలికి వదిలేస్తున్న అధికారులు

## -పొంచి ఉన్న అంటు వ్యాధుల ప్రమాదాలు

## -దిన ప్రాణగడం నడము విధులు నిర్వహణ



ఆలేరు ప్రభాతవార్త:

సోమవారం వార్త దినపత్రికలో ప్రచురితమైన నిత్యం సమస్యల సుడిగుండం నడుమ విధులు నిర్వహిస్తున్న ఆలేరు మునిసిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను గాలికి వదిలేస్తున్నారు. అని కథనంతో జిల్లా కలెక్టర్ ఇతర ఉన్నత అధికారులు దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించి శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ వస్పరి శంకరయ్య, వైస్ చైర్మన్ మొరిగాడి మాధవి వెంకటేష్, కమిషనర్ లక్ష్మి, పారిశుద్ధ కార్మికులకు రైన్ కోట్లను అందజేశారు. ఈ సందర్భంగా దీంతో పారిశుద్ధ కార్మికులు సంతోషం వ్యక్తం చేశారు.

# అంగన్‌వాడి కేంద్రాలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

## -జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండాగే

భువనగిరి ప్రభాతవార్త:



అంగన్వాడీ కేంద్రాల అప్ గ్రేడేషన్ పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కృష్ణవేణి, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వెంకటేశ్వర్లు, మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కరుణాకర్‌లతో సమావేశమైయ్యారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓలు జ్యోత్స్న, చంద్రకళ, శైలజ, స్వరాజ్యం, రమ, సమీర తదితరులు ఉన్నారు.

# వర్షాలు లేక నెమ్మదించిన వరి నాట్లు

- నారు ముదిరి అదను దాటుతుందని రైతుల్లో ఆందోళన
- ముఖం చాటేసిన వరుణుడు
- బీడులుగా మారిన పంట పొలాలు
- వాతావరణం చల్లబడటంతో వర్షాలపై అన్నదాతల ఆశలు





**దేవరకొండ, జూలై 27, ప్రభాతవార్త:** భారీ వర్షాలు లేక జులైలో సాగు పనులు నెమ్మదించాయి. గత నెల రోజులుగా వరుణుడు ముఖం చాటేయడంతో దేవరకొండ నియోజకవర్గంలో పలుచోట్ల వరి నాట్లు ముందుకు సాగడం లేదు. ప్రస్తుత వర్షాకాలంలో విభిన్న వాతావరణ పరిస్థితులు అన్నదాతలను ఆందోళనకు గురిచేస్తున్నాయి. వేసవికాలంలో బోరు బావుల్లో చుక్క నీరు లేక వరి పంటలు పూర్తిగా ఎండిపోయి అప్పుల కోరల్లో చిక్కుకున్న రైతన్నలు ప్రభుత్వ సాయం కోరారు. కానీ ఎలాంటి సాయం అందలేదు. జూన్‌లో భారీ వర్షాలు కురవడంతో బోరు బావుల్లో నీరు రావడంతో వరి నారు పోసి సాగు పనులు మొదలుపెట్టారు. నెల రోజుల నుండి వర్షం లేకపోవడంతో బోరు బావుల్లో నీరు తగ్గి వరినారు ముదిరి అదును దాటుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం వర్షాలు లేకపోవడంతో పొలం పనులు ముందుకు సాగడం లేదు. నియోజకవర్గంలో వేల ఎకరాలలో పత్తి, వరి పంటలు వెయ్యకపోవడంతో పొలాలు బీడులుగా మారాయి. పలుచోట్ల పత్తి మొక్కలు ఎండిపోయి రైతులు అప్పుల్లో చిక్కుకున్నారు. వాతావరణం చల్లబడటంతో వర్షాలపై అన్నదాతలు ఆశలు పెట్టుకొని ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు రైతులు వేడుకుంటున్నారు.

## నేడు విద్యుత్‌సరఫరాలో అంతరాయం

*కట్టంగూర్, జూలై 27,ప్రభాతవార్త*

మండలంలోని చెర్వుఅన్నారంలో విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తుల కారణంగా ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు చెర్వుఅన్నారం సబ్‌స్టేషన్ పరిధిలోగల చెర్వుఅన్నారం, గార్లబాయిగూడెం, తేలువారిగూడెం, తొట్లవారిగూడెం తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరాను నిలిపివేయడం జరుగుతుందని కట్టంగూర్ మండల విద్యుత్ అధికారి(ఎఈ ఆపరేషన్) ఆర్.ఎన్.జె.కుమార్ శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. కావున ఆయా గ్రామాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

## డిండి మండల తహశీల్దార్‌గా ఆంజనేయులు

*డిండి, జూలై 27,ప్రభాతవార్త*



డిండి మండల నూతన తహశీల్దార్‌గా అంబటి ఆంజనేయులు పదవీ బాధ్యతలు చేపట్టారు. కాగా ఇక్కడ పనిచేస్తున్న తహశీల్దార్ ఎన్.తిరుపతయ్య పదోన్నతిపై హైదరాబాద్‌కు బదిలీపై వెళ్లడంతో జనగామ జిల్లా జాఫర్‌ఘడ్ మండల తహశీల్దార్‌గా పనిచేస్తున్న ఆంజనేయులు ఇక్కడికి వచ్చారు. ఈసందర్భంగా నూతన తహశీల్దార్ ఆంజనేయులు మాట్లాడుతూ భూ సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకురావాలని ప్రజలకు సూచిం చారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తానని ఈ సందర్భంగా తహశీల్దార్ ఆంజనేయులు వెల్లడించారు.

## ప్రభుత్వ పాఠశాలకు మహర్ధశ

**కోమటిరెడ్డి చొరవతో కార్పొరేట్ స్థాయిలో విద్య**

**విద్యార్థులు ప్రతీక్ ఫౌండేషన్ సహకారాలు**

*నార్కట్‌పల్లి, జూలై 27 ప్రభాతవార్త*



చదువుతోనే ఏదైనా సాధించగలం కావున పేద వారికి ఆ చదువు కార్పొరేట్ స్థాయిలో ఉచితంగా అందించాలనే ఆకాంక్ష ఉన్న రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి వర్యులు తాను పుట్టిన గ్రామాన్ని ఆ స్థాయిలో అభివృద్ధి పరచాలనే ఆదర్శమైన అడుగు ముందుకు వేశారు.మండలంలోని తన స్వగ్రామం బ్రాహ్మణ వెల్లెంలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దారు.అంతేకాకుండా అక్కడ చదువుకునే విద్యార్థులకు పై స్థాయిలో చదువుకోవడానికి కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా సహకారాలు కూడా అందించనుండడం మరో ప్రత్యేకత.ఇంతటి బృహత్ స్థాయిలో తీర్చిదిద్దిన స్కూల్‌లో నేడు ఉదయం 10 గంటలకు పాఠశాల ఆవరణలో అధికారులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించనున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సమావేశానికి డిఈఓ, ఎంఈఓ, ఉపాధ్యాయులు హజరుకానున్న నేపథ్యంలో పాఠశాలను సందర్శించి సమావేశంలో పాల్గొనడానికి బ్రాహ్మణ వెల్లెంల, కొత్తగూడెం, ఔరవాణి, నేరడ, కొండపాకగూడెం, చౌడంపల్లి, రత్తిపల్లి, గంగోరిగూడెం, ఎలికట్టె గ్రామాలకు చెందిన విద్యార్థులు వారి తల్లిదండ్రులతో హాజరుకావాలని ఆయన కోరారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజం

**- తహసీల్దార్ కృష్ణయ్య**

*నిడమనూరు, జూలై 27, ప్రభాతవార్త:*



ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమని తహసీల్దార్ కృష్ణయ్య అన్నారు. శనివారం నిడమనూరు తహసీల్దార్ కార్యాలయంలో బదిలీపై వెళుతున్న సిబ్బందికి అయన మెమెంటోలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ బదిలీపై ఎక్కడికి వెళ్లినా పని చేసేచోట నిబద్ధతతో పని చేస్తే మంచి గుర్తింపు వస్తుందన్నారు. కార్యక్రమంలో డీటీ రషీద్, వంశీకృష్ణ, ఆర్ఐ సునిత, సైదానాయక్, వెంకటమ్మ, గోవిందమ్మ, కార్యాలయ సిబ్బంది సందీప్, శేషి, రాజిరెడ్డి, డీలర్లు తదితరులు ఉన్నారు.

## బయోటెక్నాలజీ రంగంలో అపారమైన వ్యాపార అవకాశాలు

*నార్కట్‌పల్లి, జూలై 27 ప్రభాతవార్త*

జవజాలానికి సేవలతోపాటు బయోటెక్నాలజీ రంగంలో అపారమైన వ్యాపార అవకాశాలున్నాయని మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ అచార్య అలువాల రవి అన్నారు.శనివారం ఎమ్మెస్సీ బయోటెక్నాలజీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ ఉత్సవాన్ని బయోటెక్నాలజీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయి మాట్లాడారు.ప్రపంచానికి వ్యాక్సిన్ రాజధానిగా హైదరాబాద్ ఎదిగిన క్రమాన్ని విద్యార్థులకు వివరిస్తూ మానవాళి ఎదుర్కొంటున్న అనేక సవాళ్ళను సూక్ష్మంగా పరిశీలించి ఔషధాలు చికిత్స విధానాలకు బయోటెక్నాలజీ రంగం విశిష్ట సేవలను గుర్తుచేశారు.వివిధ వ్యాపార అవకాశాలను గురించి అధ్యాపకులు విద్యార్థులకు వివరించారు.అనంతరం అధ్యాపకుల పర్య వేక్షణలో చేసిన ప్రాజెక్టులకు అవార్డులు ప్రధానం చేశారు.అనాస పువ్వులో క్యాన్సర్ నిరోధక లక్షణాలు మరియు యాంటి ఆక్సిడెంట్‌పై డా॥మాధురి పర్య వేక్షణలో చేసిన పరిశోధనలకు పేటెంట్ లభించడం గర్వకారణమని ఆయన కొనియాడారు.కార్య క్రమంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డా॥ప్రేమ్ సాగర్, డా॥మాధురి, డా॥శివరాం, డా॥ఇందిరా, సమరీన్ ఖాజీ, ప్లేస్మెంట్ సెల్ డైరెక్టర్ డా॥ప్రశాంతి తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



## గుంతల మాయంగా తవక్లాపూర్ రహదారి

*డిండి, జూలై 27,ప్రభాతవార్త*




ఇటీవల కురుస్తున్న వర్షాలకు రోడ్లు గుంతలమయంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలోని నగార దుబ్బ తండ గ్రామపంచాయతీ నుండి తవక్లాపూర్ గ్రామపంచాయతీ మధ్యన ఉన్నటువంటి మట్టి రోడ్డు ఇటీవల కురిసిన వర్షాలకి రోడ్డు మొత్తం పెద్ద పెద్ద గుంతలుగా తయారై ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారింది. దీంతో రాత్రి వేళలో వచ్చే ప్రయాణికులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది ఎక్కడ ఏ గుంత ఉందో తెలియని పరిస్థితి గత ప్రభుత్వంలో రోడ్డు మంజూరైందని చెప్పి శిలాఫలకాలు నిర్మించి ఘనంగా ఓపెనింగ్ చేశారు కానీ ఇంత వరకు ఎలాంటి పనిమాత్రం జరుగలేదు. దీనిపై అధికారులు స్పందించి వెంటనే బీటీ రోడ్డు వేసే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి ఈ సమస్యను పరిష్కరించవలసిందిగా ఎఐఎస్ఎఫ్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు ఎనమల్ల నవీన్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## కామారెడ్డి కాంగ్రెస్ బిసి డిక్లరేషన్‌ను అమలు చేయాలి

**: ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు జక్కలి రాజు**

*సంస్థాన్‌నారాయణపురం, జూలై 27 ప్రభాతవార్త*



రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల ముందు ఇచ్చిన కామారెడ్డి బిసి డిక్లరేషన్ అమలు చేయాలని బిజెపి ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు జక్కలి రాజు యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లే ముందు బిసి రిజర్వేషన్లను మరింత పెంచాలన్నారు. తెలంగాణలో అధిక జనాభా బిసిలు ఉన్నారని, వారికి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించా లన్నారు. బిసి విద్యార్థులకు ర్యాంకులతో సంబంధం లేకుండా ఉపకార వేతనాలను అందజేయాలని, ప్రతి జిల్లా కేంద్రంలో రూ.50 కోట్లతో జయశంకర్ ఐక్య బిసి భవన్ పేరుతో నిర్మిస్తామని హామీ ఇచ్చారని, వాటిని అమలు చేయాలన్నారు. గత ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే ఓబిసి మోర్చా ఆధ్వర్యంలో ఉద్యమాలను నిర్వహిస్తామన్నారు.

# విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగియుండాలి

## మిర్యాలగూడ షీటీమ్ ఎస్ఐ రువ్వ కోటేష్


మిర్యాలగూడ, జూలై 27 ప్రభాతవార్త



విద్యార్థి దశ నుండే చట్టాలపై అవగాహన కలిగియుండాలని మిర్యాలగూడ షీటీమ్ ఎస్ఐ రువ్వ కోటేష్ అన్నారు. జిల్లా ఎస్పి అదేశాల మేరకు శనివారంమిర్యాలగూడ మండలం తుంగపాడ్‌లోని జడ్‌పిహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు ఫోక్స్ చట్టం, బాల్య వివాహాలు, ఈవ్‌టిజింగ్, వాహన చట్టం, సైబర్ నేరాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సమాజంలో అడపిల్లలు ఎదుర్కొంటున్న పలు రకాల వేధింపులు తదితర అకృత్యాలపై అపదలో అత్యవసర పరిస్థితుల్లో 100 నెంబర్‌కు డయల్ చేయడంతో పాటు ఉన్న చోట నుండి తక్షణ సాయం పొందేందుకు వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్ తదితర సామాజికమాద్యమాల ద్వారా సమాచారం అందించి అపద నుండి కాపాడుకోవాలన్నారు. చట్టాలపై అవగాహన పెంచుకొని భవిష్యత్‌లో చట్టవ్యతిరేక చర్యలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు ఎస్ఐ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐలు నందిపాటి ప్రభాకర్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రైకార్ చైర్మన్‌ను సత్కరించిన రాంజీ నాయక్

రాజాపేట ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్‌ను శుక్రవారం ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి యాదాద్రి భువనగిరి జిల్లా డీసీసీ ఎస్టీసెల్ చైర్మన్ రాంజీ నాయక్ చౌహాన్ బృందం సత్కరించారు. ఈ కార్యక్రమంలో పుట్టగూడెం తండా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు భూక్యా నరసింహా నాయక్‌లు ఉన్నారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం శాలువాతో సత్కరించారు.

## నవ భారతి యూత్ ఆర్థిక సాయం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల కేంద్రంలోని కోయ యాదమ్మ మృతి చెందగా శుక్రవారం నవభారత్ యూత్ రూ.5వేలు ఆర్థిక సాయం అందించి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా నవభారత్ యూత్‌ను పలువురు అభినందించారు.

## రాజాపేటలో ఉచిత వైద్య శిబిరం విజయవంతం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల కేంద్రంలో శుక్రవారం ప్రేయర్ పవర్ చర్చ్ సౌజన్యంతో ఆరు రకాల ఉచిత ఆరోగ్య క్యాంపు ఫాదర బార్నా బాస్ బృందం నిర్వహించారు. రాజాపేట తహసిల్దార్ దామోదర్, సబ్ ఇన్‌స్పెక్టర్ నాగుల ఉపేందర్ యాదవ్‌లు ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, గ్రామ ప్రజలు, వివిధ గ్రామాల వాసులు పాల్గొన్నారు. హ్యాండ్ ఆఫ్ హోప్ వారి సౌజన్యంతో జయరాజు వైద్య బృందంతో కలిసి పాస్టర్లు బ్రాంహమ్, ప్రకాష్, సునీల్, పాల్ రెడ్డి, యోబు, పాల్‌రాజు, జయ్‌రాజు, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## సిపి ఆదేశాలతో సైకిల్‌పై గ్రామంలో పోలీసుల పర్యవేక్షణ

### -ఫ్రెండ్లీ పోలీస్ లక్ష్యసాధనకు మరింత దోహదం

### -సైక్లింగ్‌తో ఆనందం, ఆరోగ్యం, విధుల పట్ల మరింత గౌరవం పెరిగిందన్న పోలీసులు

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలీసు బృందం మండల కేంద్రమైన రాజాపేటలో శనివారం రాత్రి సైకిల్‌పై పర్యటిస్తూ పరిస్థితులను పర్యవేక్షించారు. ఎస్ఐ నాగుల ఉపేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఏఎస్ఐ ప్రకాష్, జమేదార్ యాదగిరిలు గ్రామంలో పర్యవేక్షణ జరిపారు. మూడు సైకిళ్ల ఇవ్వగా, వాటిపై గ్రామంలో పర్యవేక్షణ జరపాలని సిపి ఆదేశాలు ఉండగా రాజాపేట పోలీసు బృందం ఆచరిస్తున్నారు. సైకిల్‌పై గ్రామంలో పర్యటించడంతో ప్రజలకు మరింత చేరువ కావడంతో పాటు ఆరోగ్యం, వ్యాయామం ఉంటుందన్నారు. ప్రజలతో మరింత సన్నిహిత సంబంధాలు పెరగడంతో పాటు వారి సమస్యలను నేరుగా తెలుసుకునే అవవకాశం కలుగుతోందని, తమ వృత్తి పట్ల ప్రజలకు మరింత గౌరవం పెరిగిందని వారు అన్నారు. పోలీసులు సైకిల్‌పై గ్రామంలో తిరగడం పట్ల ప్రజలు, అన్ని పార్టీల నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. ఫ్రెండ్లీ పోలీస్ లక్ష్య సాధనలో ఇది బాగా తోడ్పడుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

## విష్ణు సహస్రనామ మహిళా బృందం సామూహిక పారాయణం

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శనివారం రాత్రి విష్ణు సహస్రనామ మహిళా సంఘ బృందం సామూహిక పారాయణం చేపట్టారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. విష్ణు సహస్రనామార్చనలు, హనుమాన్ చాలీసా, గోవింద నామాలు, శ్రీ లలిత సహస్రనామార్చనలు, పలు అర్చన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిర్రు భాగ్యలక్ష్మి, ర్యాపాక భాగ్యలక్ష్మి, చామకూర అరుణ, ఉప్పల స్వప్న, అనిత తదితరులు ఉన్నారు. అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లకు మంగళహారతి నైవేద్య సమర్పణ చేశారు. తీర్థ ప్రసాద వితరణ జరిగింది. గ్రామ, ప్రజల క్షేమం కోసం ప్రతి శనివారం పారాయణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు విష్ణు సహస్రనామ మహిళా బృందం సభ్యులు చెప్పారు.






## మున్సిపల్ వాహనాల ద్వారా వ్యర్థాలు తరలించాలి

### -25వ వార్డు ఇంచార్జి గోదాల జానకీరాంరెడ్డి

మిర్యాలగూడ, జూలై 27 ప్రభాతవార్త



పరిసరాల పరిశుభ్రత కోసం వార్డు ప్రజలు మున్సిపల్ వాహనాల ద్వారానే వ్యర్థాలు తరలించాలని 25వ వార్డు కాంగ్రెస్ ఇంచార్జి గోదాల జానకీరాంరెడ్డి అన్నారు. అందురూ బాగుండాలి అందులో మనం ఉండాలనే నినాదంతో శనివారం వార్డులో పారిశుద్ధ్య చర్యలు పరిశీలించి మాట్లాడారు. సీజనల్ వ్యాధుల దృష్ట్యా ప్రజలు అనారోగ్య భారిన పడకుండా ముందస్తు ప్రణాళికలో భాగంగా అహర్నిశలు వార్డు ప్రజలకోసం తపిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు వ్యర్థాలను రోడ్ల వెంట, ఖాళీ ప్రదేశాల్లో పారవేయకుండా చెత్త సేకరించే వాహనాల ద్వారా డంపింగ్ యార్డుకుత రలించాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అదేశాల మేరకు అగస్టు 15 వరకు 25వ వార్డు పరిశుభ్రతలో పట్టణానికి అదర్శంగానిలవాలని కోరారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక చేయూత

వలిగొండ ప్రభాతవార్త:



మండలంలోని చిత్తాపురం గ్రామానికి చెందిన వల్లమల్ల కిష్టమ్మ ఇటీవల అనారోగ్యానికి గురై మృతి చెందడంతో ఆమె కుటుంబానికి స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సౌజన్యంతో రూ.5వేలు ఆర్థిక సాయాన్ని ఆమె కుటుంబ సభ్యులకు శనివారం స్థానిక కాంగ్రెస్ నాయకుల ఉఅందజేశారు. ఈ కార్యక్రమంలో పీసరి వెంకటరెడ్డి, వల్లమల్ల బిక్షపతి, సోమిరెడ్డి, నరసింహ, చిగురి పాపయ్య, లక్ష్మయ్య, లింగస్వామి, ఖలీల్, ధర్మయ్య, శీర్గ ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన మిత్రుని కుటుంబానికి ఆర్థిక చేయూతనందించిన క్లాస్మేట్స్

వలిగొండ ప్రభాతవార్త:

పోచంపల్లి పట్టణానికి చెందిన చెరక నరేష్ ఈనెల 7వ తేదీన మృతి చెందగా 2006-2007 స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివిన క్లాస్మేట్స్ మిత్రుడు కోల్పోగా అతని కుటుంబ సభ్యులకు రూ.20,510 ఆర్థిక సహాయాన్ని అందించారు.



# మానవ అక్రమ రవాణాను అడ్డుకోవాలి

## ఎస్ఐ యాదవేందర్‌రెడ్డి



*మోతె,27జూలై,(ప్రభాతవార్త):*
మానవ అక్రమ రవాణా చేయడం నేరమని,అలా చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ యాదవేందర్‌రెడ్డి అన్నారు.శనివారం మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని మోతె మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ సౌజన్యంతో యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులను బెదిరించడం,బలవంతం చేయడం,అసభ్యంగా ప్రవర్తించడం, మోసంచేయడం,అపహరణ, అక్రమ రవాణకు ప్రేరేపించడం చేస్తే చట్టప్రకారం నేరమని, ఇలాంటప్పుడు చైల్డ్ టోల్ ఫ్రీ నెంబర్ 100,1098,112 లను సంప్రదించాలని కోరారు. ఎయిడ్ సంస్థ జిల్లా బాధ్యులు వగ్గు సోమన్న మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా చేయడం ఘోరమైన నేరమని ,దీనిని అరికట్టడానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. పిల్లలను అక్రమ రవాణా చేయడం ద్వారా వ్యభిచా వృత్తులకు దించడం చట్టపరమైన నేరమని,పిల్లలు పనిలో కాదు బడిలోఉండాలని కోరారు.అనంతరం వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిసిడిఓ పూలన్,తహసీల్దార్ సంఘమిత్ర,పాఠశాల ప్రిన్సిపాల్ ధనలక్ష్మి,ఎయిడ్ సంస్థ బాధ్యులు అంజలి,ఎలంధర్,ఏఎన్ఎం పద్మకుమారి, అంగన్వాడీ కార్యకర్తలు పార్వతి,పద్మ,ఆశ కార్యకర్త లక్ష్మి,పోలీస్ సిబ్బంది,ఉపాధ్యాయ బృందం,విద్యార్థినిలు పాల్గొన్నారు.

# మలిదశ ఉద్యమకారులకు 5వేల పెన్షన్ ఇవ్వాలి

## ధూళిపాల ధనుంజయ నాయుడు



*పెన్‌పహాడ్,27జూలై,(ప్రభాతవార్త):*
ప్రత్యేక తెలంగాణ సాధనకోసం మలిదశ తెలంగాణ ఉద్యమంలో పాల్గొని నేడు ఆర్థిక ఇబ్బందులతో అల్లాడుతున్న 50 సంవత్సరాలు నిండిన తెలంగాణ ఉద్యమకారులకు నెల 5 వేల రూపాయల పెన్షన్ అందించాలని బిసి హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాల ధనుంజయ నాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.శనివారం ఆయన మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా పొలిటికల్ జెఏసిగా ఏర్పడి అనేక కార్యక్రమాలతో సబ్బండ వర్గాలవారిని ఉద్యమంలోకి తీసుకొచ్చి ఉరకలెత్తించిన అనేకమంది నేడు వయోభారంతో ఆర్థిక,ఆరోగ్యపరమైన ఇబ్బందులతో సతమతమవుతున్నారని,వారందరినీ ఆదుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్యమకారులను గుర్తుంచుకొని వారికోసం సంక్షేమ బోర్డు ఏర్పాటుచేయాలని,సంక్షేమ పథకాలలో 20కేటాయించాలని,నామినేటెడ్ పదవుల్లో ఉద్యమకారులకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు.అదేవిదంగా ఉద్యమకారులకు ఉచిత బస్సు సౌకర్యం,ఆరోగ్య కార్డులు,ఉద్యమంలో పాల్గొన్న నిరుద్యోగ యువతకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిజి హక్కుల సాధన సమితి జిల్లా నాయకులు రావుల సత్యం,చిలకరాజు శ్రీను,రావుల కృష్ణ,గైగుళ్ల శ్రీరాములు,ఉన్నారు.

# మహిళా చట్టాలపై అవగాహన

*ప్రభాతవార్త, సూర్యాపేట:*




మహిళా శిశు సంక్షేమ శాఖలోని మహిళా సాధికారత కేంద్రం వారి ఆధ్వర్యంలో డీఎల్ఎస్ఏ వారితో కలిసి శ్రీ వెంకటేశ్వరా డిగ్రీ కళాశాల యాజమాన్యం సహకారంతో కళాశాలలో విద్యార్థులకి మహిళా చట్టలపై శనివారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా చీఫ్ లీగల్ సర్వీస్ అథారిటీ వసంత సత్యనారాయణ పిళ్ళై మాట్లాడుతూ.. కొత్తగా వచ్చిన చట్టలలో మహిళా చట్టాల యొక్క ప్రాముఖ్యత, వాటి తీవ్రత తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం డిస్ట్రిక్ట్ మిషిన్ కోఆర్డినేటర్ చైతన్య, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ వెంకటరత్నం, వెంకటేశ్వరా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, షీ టీం ఎస్ఐ నీలామా తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరీషుని సేవలో హై కోర్టు న్యాయమూర్తులు



*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*
యాదగిరిగుట్ట జూనియర్ సివిల్ జడ్జ్ కమ్ ఫస్ట్ క్లాస్ జుడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టు ప్రారంభం సందర్భంగా యాదగిరిగుట్ట చేరుకున్న తెలంగాణ రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఈ.వి.వేణుగోపాల్, జస్టిస్ టీ.వినోద్‌కుమార్, జస్టిస్ లక్ష్మణ్, జస్టిస్ కె.సుజనలు యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారిని దర్శించుకున్నారు. వారికి యాదాద్రి ఆలయ కార్యనిర్వహణాధికారి ఎ.భాస్కర్‌రావు స్వామి వారి దర్శన ఏర్పాట్లు జరిపించారు. దర్శనానంతరం ఆలయ ముఖ మండపంలో వేదపండితులు వేదాశీర్వచనము చేశారు. అనంతరం కార్యనిర్వహణాధికారి స్వామివారి ప్రసాదములు, శ్రీ స్వామి వారి ఫోటోలను అందజేశారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కిరణ్ గౌడ్

*తుర్కపల్లి ప్రభాతవార్త:*
తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామానికి చెందిన కుంభం ఇస్తారి మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సూదగాని కిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో కుంభం లింగమయ్యకు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు జింకల ఎల్లేష్ యాదవ్ శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కుంభం మల్లయ్య, దేశబోయిన ప్రశాంత్, కుంభం సత్తయ్య, కుంభం సాయిలు, బూరుగు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.




# పోస్టల్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

*పెన్‌పహాడ్,27జూలై,(ప్రభాతవార్త):*



పోస్టాఫీసుల ద్వారా కేంద్ర ప్రభుత్వం అందించే పోస్టల్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని హుజూర్‌నగర్ పోస్టల్ సబ్ డివిజన్ మెయిల్ వర్సెల్ జి.కోటయ్య కోరారు.శనివారం మండల పరిధిలోని లింగాల గ్రామంలో బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్‌లో తనిఖీలు నిర్వహించి మాటాడారు.పోస్టాఫీస్‌లో ప్రజలకు అనేక పథకాలు ఉన్నాయని,స్థానిక పోస్టల్ పాస్టర్‌లను సంప్రదిస్తే పథకాలను వివరిస్తారని తెలిపారు.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఉపయోగపడే రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ ,ఎంప్లాయిస్‌కు గ్రాడ్యుయేషన్‌కు ఎంతో ఉపయోగపడే పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ అద్భుతంగా రాణిస్తున్నాయని,వాటితోపాటు నెలవారి రికవరింగ్ డిపాజిట్,సేవింగ్ బ్యాంక్ అకౌంట్,టైం డిపాజిట ్,ఎంఎస ్ఎస్‌సి,ప్రమాదబీమా తదితర పథకాలు ఉన్నాయని వాటిని ఉపయోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ పోస్టాఫీసర్లు తిరుపతయ్య,రాంబాబు,అసిస్టెంట్ బ్రాంచ్ పోస్టుపాస్టర్లు పుల్లయ్య,కవి శ్రీలేఖ తదితరులు పాల్గొన్నారు.

# పశు వైద్యాధికారిగా నాగేందర్

*త్రిపురారం,27జూలై,(ప్రభాతవార్త):*



త్రిపురారం పశువైద్యాధికారిగా డాక్టర్ చందూరి నాగేంద్ర శనివారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు.సాధారణ బదిలీల్లో భాగంగా సూర్యాపేట జిల్లా గరిడేపల్లి పశువైద్యశాలలో పని చేస్తున్న ఆయన ఇప్పటివరకు ఇక్కడ పని చేసిన డాక్టర్ శశికళ స్థానంలో నియమితులయ్యారు.ఇక్కడ పని చేస్తున్న శశికళ మండలంలోని అంజనపల్లి పశు వైద్యశాలకు బదిలీకాగా ,ఆమె స్థానంలో ఆయన ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు.అదేవిదంగా అంజనల్లి పశువైద్యాధికారిగా పని చేస్తున్న డాక్టర్ జ్ఞానేశ్వర ప్రసాద్ మిర్యాలగూడ మండలం తుంగపాడుకు బదిలీ కావడంతో ఆయన స్థానంలో శశికళ ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ విధుల నిర్వహణలో సహకరించిన సిబ్బంది ,రైతులకు కృతజ్ఞతలు తెలిపారు.

# సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా వ్యవహరించాలి

*త్రిపురారం,27జూలై,(ప్రభాతవార్త):*
అందుబాటులోఉన్న ఆధునిక సాంకేతికను వినియోగించుకొని సులభంగా డబ్బులు సంపాదించేందుకు అలవాటు పడిన కొందరు సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ కైగూరి వీరశేఖర్ అన్నారు.శనివారం కంపసాగర్ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో జిల్లా పోలీస్ అధికారి ఆదేశాలమేరకు పోలీస్ కళాజాత ఆద్వర్యంలో నిర్వహించిన సైబర్ నేరాల,మాదక ద్రవ్యాల నియంత్రణ,బాల్య వివాహాలు,మహిళలు,చిన్నారులపై వేధింపులు,అఘాయిత్యాలు తదితర విషయాలపై విద్యార్థినిలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కళాకారులు,ఉపాద్యాయినిలు,విద్యార్థులు పాల్గొన్నారు.



# విద్యార్థులు బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలి

## -ఎస్ఐ పాండు, హెచ్ఎం రఘురాం రెడ్డి

మోటకొండూర్ ప్రభాతవార్త:

విద్యార్థులు చదువులతోపాటు అన్ని రంగాలలో చురుకైన బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని స్థానిక ఎస్ఐ పాండు, ప్రధానోపాధ్యాయులు కేతిరెడ్డి రఘురామిరెడ్డిలు అన్నారు. శిక్షా సప్తాహ్‌లో భాగంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం మొక్కలు నాటారు. కార్యక్రమంలో భాగంగా ప్లాంట్ పర్ మదర్ నిర్వహించారు. అనంతరం వారు పిల్లలతో ముచ్చటించి చదువుపట్ల ఆసక్తి కలిగేలా ప్రోత్సహించారు. నూతనంగా ఎకో క్లబ్ ఏర్పాటు చేశారు. సైన్స్ టీచర్ చొల్లేటి శ్రావణ్ కుమార్, తరగతి నుండి ఐదుగురు వలంటీర్లతో కమిటీ ఏర్పాటు చేశారు. కమిటీ సభ్యులకు ఎకో ఫ్రెండ్లీ వాతావరణానికి వారి బాధ్యతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు



విశ్వరూపం, బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, భాగ్యశ్రీ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా పర్యటించిన రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల కమిషన్ చైర్మన్

భువనగిరి ప్రభాతవార్త:



శనివారం రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సీ,ఎస్టీ శాఖల అభివృద్ధి పథకాలను సమీక్షించారు. అనంతరం శ్రీ యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామివారిని, స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ అభివృద్ధి శాఖాధికారి ఎస్.జైపాల్ రెడ్డి, డిఆర్‌డిఓ కృష్ణన్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యామ్ సుందర్, ఎస్సీ శాఖ వార్డెన్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శిఖా సప్తాహ్ కార్యక్రమం

భువనగిరి ప్రభాతవార్త:



శిక్షా సప్తహ 2024 పిఎం కెవి భువనగిరి పాఠశాలలో వృక్షారోపణ కార్యక్రమం పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ భువనగిరి పాఠశాలలో శిక్షా సప్తాహ్ సందర్భంగా ఏక్ పెడ్ మాకా కే నామ్ వృక్షారోపణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎన్.చంద్రమౌళి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# భావన జ్ఞాపకార్థంగా వైకుంఠ రథం బహుకరణ

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

భువనగిరి పట్టణంలో 13వ వార్డు కౌన్సిలర్ కవిత, నరసింహ చారి కూతురు కుమారి భావన జ్ఞాపకార్థం రూ.6లక్షలతో ఏర్పాటు చేసిన వైకుంఠ రథం వాహనాన్ని శనివారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ బీజేపీ జిల్లా అధ్యక్షులు పీవీ శ్యాంసుందర్‌రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనగామ నరిసంహ చారి కుటుంబ సభ్యులు, మున్సిపల్ చైర్మన్, 13వ వార్డుకు చెందిన ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.




# అండర్ డ్రైనేజీ పనులు మొదలుపెట్టి వదిలేశారు

## -రోడ్డుపై రాకపోకలు నిలిచిపోయి తీవ్ర అవస్థలను ఎదుర్కొంటున్న కాలనీవాసులు

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో అండర్ డ్రైనేజీ విషయమై రోడ్డు పగలగొట్టి డ్రైనేజీ పనులు ప్రారంభించి అలానే వదిలేయడంతో రోడ్డంతా అస్తవ్యస్తంగా మారి పూర్తిగా రాకపోకలు నిలిచిపోయి స్కూల్ విద్యార్థులు, వృద్ధులు, వాహనదారులు దినచర్యలో భాగంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయంపై కాంట్రాక్టర్‌ని నిలదీయగా పైప్ లైన్ వరకే కాంట్రాక్టు ఇచ్చారని, రోడ్డు ప్రపోజల్ లేదని తెలపడంతో కాలనీ ప్రజలు మున్సిపల్ కమిషనర్, పంచాయతీ రాజ్ ఏఈకి పలుమార్లు తెలియజేసినప్పటికీ ఫలితం లేకపోవడంతో స్థానిక క్రపజలు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. ఇప్పటికైనా పంచాయతీరాజ్ అధికారులు, మున్సిపల్ అధికారులు బాధ్యత తీసుకొని వెంటనే రోడ్డు పనులు ప్రారంభించి వాహనాలు వెళ్లే విధంగా రోడ్డును సరిచేయాలని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం ఆజాద్‌కు ఘన నివాళులు

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ మైనార్టీ మోర్చా ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మాజీ రాష్ట్రపతి భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ రాష్ట్ర నాయకులు ఎండి .మహమూద్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు చందా మహేందర్ గుప్త, జిల్లా అధికార ప్రతినిధి నీలం రమేష్, నాయకులు రత్నపురం శ్రీశైలం, కిషన్ జీ తదితరులు పాల్గొన్నారు.

యాద్రాద్రి భువనగిరి వార్త

# ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

ఆలేరు ప్రభాతవార్త:



ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బీజేపీ జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చయ్య, ఆలేరు మండల పార్టీ అధ్యక్షుడు పూజారి కుమారస్వామి గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని కొలనుపాక గ్రామంలో మండల విస్తృత స్థాయి సమావేశానికి వారు ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అంకిరెడ్డి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు భోగ శ్రీనివాస్, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు లక్ష్మి, మండల మహిళా మూర్తి అధ్యక్షులు అర్చన, మండల ఉపాధ్యక్షులు మాసాపేట రాజు, రవి, నాయకులు శ్రీకాంత్, అమర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని ఎమ్మెల్యేకు వినతి

ఆలేరు ప్రభాతవార్త:



ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించే విధంగా ప్రభుత్వంపై వత్తిడి తేవాలని కోరుతూ, జూలై 27న అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా అసెంబ్లీ గేటు ముందు ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్యకు వినతపిత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ కన్వీనర్ పనుపునూరి వీరేశం, పోరాట కమిటీ సభ్యులు ఆర్.జనార్ధన్, మొరిగాడి చంద్రశేఖర్, చెక్క వెంకటేష్, కేమిడి ఉప్పలయ్య, ఇక్కిరి సహదేవ్, పద్మ సుదర్శన్, తుంగ కుమార్, పంగ రవి, కామిటికారి అశోక్, ఎం.డి.సలీం, బాంబే రవి, నంద గంగేష్, జూకంటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలు

ఆలేరు ప్రభాతవార్త:

భారతరత్న, మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలు పురస్కరించుకొని, ఆలేరు పట్టణంలో రాఘవ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో నేతాజీ సుభాస్ చంద్రబోస్ విగ్రహం ఘనంగా పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాఘవ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు పులిపలుపుల మహేష్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, పాత్రికేయులు కుర్షిద్ పాషా, బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి వడ్డెమాను నరేందర్, స్పందన ఫౌండేషన్ చైర్మన్ పంతం కృష్ణ, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు సముద్రాల శ్రీనివాస్, బీజేపీ పట్టణ ఉపాధ్యక్షులు ఐలి సందీప్, కాంగ్రెస్ నాయకులు సూదాగాని సాగర్, బీఆర్ఎస్ నాయకులు ఎండి.ఫయాజ్, కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# ఏఐటీయుసి జిల్లా విస్తృత కౌన్సిల్ సమావేశం జయప్రదం చేయండి

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 27 ప్రభాతవార్త



ఈనెల 29న కోదాడలో జరిగే జిల్లా జిల్లా విస్తృత కౌన్సిల్ సమావేశంను జయప్రదం చేయాలని ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ అన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో శనివారం ఏఐటియుసి మండల కమిటి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు జడ శ్రీని వాస్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ అసంఘటిత రంగంలో పని చేస్తున్న కార్మికులందరికీ ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస యలను పరిష్కరించాలని, వేలిముద్ర విధానం తొలగించి పాత పద్ధతిలో భవన నిర్మాణ కార్మికులకు కార్డులు ఇవ్వాలన్నారు. 55 సంవత్సరాలు దాటిన ప్రతి కార్మికుడికి రూ.6 వేలు పింఛన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎల్లావుల రాములు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 6 గ్యారంటీలను అమలు చేసి అర్హులైన పేద, మధ్య తరగతి కుటుంబాలకు రేషన్ కార్డులు, ఇల్లు, ఇండ్ల స్థలాలు, కార్మికులకు మొదటిప్రాధాన్యత ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జట్టి ప్రసాద్, దగ్గుపాటి సత్యానందం , బెజ్జ ం రమేష్, బానోతు సైదులు, జక్కుల మల్లయ్య, ముడుసు పాపారావు, ములకలపల్లి నరసింహారావు, జక్కుల రమణ, బెజ్జం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల వేలం

### రూ.2 లక్షల 56వేల 296 ఆదాయం

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 27 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ ఎక్సైజ్ కార్యాలయంలో శనివారం జిల్లా ఎక్సైజ్ అధికారి ఆర్.లక్ష్మానాయక్ ఆధ్వర్యంలో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాల వేలం నిర్వహించారు. వాహనాల వేలంలో సీజ్ చేసిన వాహనాలను రూ.2 లక్షల 56వేల 296లు వేలం పాటలో కొనుగోలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిఐ నాగా ర్జునరెడ్డి, ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు

## పడాల ముత్యాల్ మెమోరియల్ హైస్కూల్‌లో బోనాల ఉత్సవాలు

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండల కేంద్రంలోని పడాల ముత్యాలు మెమోరియల్ హై స్కూల్లో శనివారం సాంస్కృతిక దైనందిన కార్యక్రమాల్లో భాగంగా తెలంగాణ పండుగ అయిన బోనాల ఉత్సవాలను పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జంగిటి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయుడు నరసింహ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బొత్త ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామానికి చెందిన కుంభం ఇస్తారి మరణించడంతో వారి కుటుంబానికి బొత్త వెంకటేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బొత్త రాములు 50 కిలోల బియ్యాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కుంభం మల్లేశం, బుద్ధి చంద్రయ్య, ఆవుల మల్లేశం, ఆలేటి శ్రీశైలం, బర్లా అశోక్, కుకుట్ల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఫస్ట్‌క్లాస్ కోర్టును ప్రారంభించిన హై కోర్టు న్యాయమూర్తులు

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:





యాదగిరిగుట్టలో జూనియర్ సివిల్ జడ్జి ఫస్ట్ క్లాస్ జ్యూడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు భవనాన్ని శనివారం హైకోర్టు జడ్జి, జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ ఈవీ వేణుగోపాల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ టి.వినోద్‌కుమార్, రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ కె.లక్ష్మణ్, రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ కె.సుజన, హైకోర్టు రిజిస్ట్రార్ మధుసూదన్ రావు హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఈ.వి.వేణుగోపాల్ మాట్లాడుతూ.. సకాలంలో కేసుల పరిష్కారంతో పాటు అట్టడుగు స్థాయి వారికి కూడా న్యాయం సత్వరమే అందేలా కోర్టులను అభివృద్ధి చేయడం జరుగుతున్నట్లు తెలిపారు. అనంతరం న్యాయమూర్తులను వివిధ బార్ అసోసియేషన్స్ ప్రతినిధులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి వి.మాధవిలత, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి డి.నాగేశ్వర్ రావు, జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే, అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి.కవిత, రామన్నపేట ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి ప్రదీప్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎస్.చందన, ఆలేరు జూనియర్ సివిల్ జడ్జి, నూతన యాదాద్రి కోర్టు ఇంచార్జి జూనియర్ సివిల్ జడ్జి ఎస్.సుమలత తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ వార్త

## వైభవంగా శ్రీవెంకటేశ్వరుని పల్లకీ సేవలు

మేళ్లచెరువు జూలై 27 ప్రభాతవార్త

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ ంలో శనివారం సందర్భంగా పల్లకీ సేవలు, సహస్రనామ అర్చనలు, అభిషేకములు, శ్రీవిష్ణు సహస్రనామ పారాయ ణములు, హారతులు, దైవనామ స్మరణ భజన లు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో నరగిరినాథుని రంగభట్ట రాచార్యులు, నల్లాన్‌చక్రవర్తుల వెంకటప్రసా దాచారు ్యలు, చెట్లూరి వాసుదేవాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్థినీ విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

నేరేడుచర్ల జూలై 27 ప్రభాతవార్త



విద్యార్థినీ విద్యార్థులు భవిష్యత్‌లో తాము సాధించబోయే లక్ష్యాలను నిర్దేశించుకొని అందుకు అనుగుణంగా సాధన చేస్తూ శిక్షణ పొందినప్పుడే ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ సంస్థ శిక్షకులు మామిడి సత్యనారాయణ సూచించారు. శనివారం మండలంలోని పెంచికల్‌దిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శిక్షణ సప్తాహ కార్య క్రమంలో భాగంగా వ్యక్తిత్వ వికాసంపై విద్యార్థినీ విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కోవడానికి అవసరమై నైపుణ్యతను అందరు అలవర్చుకోవాలన్నారు. విద్యార్ది దశలో నిర్లక్ష ్యం ప్రదరి ్శస్తూ తప్పటడుగులు వేస్తే భవిష్యత్ అంధకారమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధా ్యయులు ఎల్.శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చిల్లేపల్లి చెక్‌పోస్టు వద్ద నాకా బందీ

### - వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు




నేరేడుచర్ల జూలై 27 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలంలోని ఉమ్మడి జిల్లా సరిహద్దు ప్రాంతమైన చిల్లేపల్లి చెక్ పోస్టు వద్ద శనివారం సాయంత్రం ఎస్ఐ రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో నాకా బందీ నిర్వహించారు. ఇటీవల జిల్లాలో గంజాయి, గుట్కా, పీడిఎస్ బియ్యం అక్రమంగా తరలిస్తుండగా పోలీసులు పెద్ద ఎత్తున పట్టుకొని కేసులు నమోదు చేశారు. ఈనేపథ్యంలో అక్రమ రవాణాను అరికట్టడం కోసం వాహనాల తనిఖీని ముమ్మరం చేశారు. జిల్లా ఎస్పీ సన్ ప్రీత్‌సింగ్ ఆదేశాల మేరకు సాయంత్రం 5.30 నుండి 9.30గం. వరకు జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద నాకాబందీ నిర్వహించి వచ్చీ పోయే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి ధృవపత్రాలను పరిశీలించారు. ఈ తనిఖీలో ఏఎస్ఐ సైదులు, పోలీస్ సిబ్బంది విష్ణు, వెంకట్, గోవింద్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్‌లో చేనేత కార్మికుల సంక్షేమాన్ని మరిచిన రాష్ట్ర ప్రభుత్వం

తిరుమలగిరి ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 2024-25 వార్షిక బడ్జెట్‌లో చేనేత రంగాన్ని, చేనేత కార్మికుల ప్రయోజనాలకు ఏ మాత్రం పట్టించుకోలేదు అని చేనేత సంఘం జిల్లా నాయకులు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి వంగరి బ్రహ్మం అన్నారు. శనివారం జరిగిన తిరుమలగిరి మండల చేనేత సంఘంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికైనా ప్రభుత్వం చేనేత కార్మికులను ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కొండయ్య, అక్కల ఉప్పలయ్య, వంగరి రమేష్, కొక్కుల సోమనర్సయ్య, మద్దూరి శేఖర్, చిలుకమారి జయరాములు, వంగరి కోటయ్య, కోట



రాములు, వెంగలి పాండయ్య, మంచే అంబాదాస్, కోట సిద్ది రాములు, వెంగలి మధు, వంగరి శ్రీను, కోమటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి వార్త

తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం

# చేనేతకు బడ్జెట్‌లో స్పష్టత ఇవ్వని రాష్ట్ర సర్కార్

## -చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు

మోత్కూర్ ప్రభాతవార్త:



చేనేతకు రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన, బడ్జెట్ కేటాయించక పోవడంతో, చేనేత పరిశ్రమ భవిష్యత్తుపై, చేనేత కార్మికులు ఆందోళన చెందుతున్నారని, ఇప్పటికైనా, ప్రభుత్వం చేనేతకు ప్రత్యేక బడ్జెట్‌ను ప్రకటించి, చేనేత పరిశ్రమను ఆదుకోవాలని, చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన మోత్కూర్‌లో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ.. పనులులేక, ఆర్థిక ఇబ్బందులతో, చేనేత కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే సిరిసిల్లలో పవర్ లూమ్ కార్మికుల ఆందోళన మొదలైందని గుర్తు చేశారు. ప్రభుత్వం చేనేతకు ప్రత్యేక బడ్జెట్ ప్రకటించి, చేనేత పరిశ్రమను పరిరక్షించి, చేనేత, పవర్ లూమ్ కార్మికులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత నాయకులు చింతకింది సోమరాజు, లక్ష్మి, వడ్డేపల్లి లక్ష్మణ్, వడ్డేపల్లి లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు రోటరీ క్లబ్ భద్రాచలం ఆధ్వర్యంలో రోటరీ మండేటరి ప్రోగ్రాం సందర్భంగా రోటరీ క్లబ్ భద్రాచలం అధ్యక్షుడు ధార బాలాజీరావు అధ్యక్షతన ప్రోగ్రాం చైర్మన్ డా.ముదిగొండ రామకృష్ణ ఆధ్వర్యంలో 100 మంది గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెక్రటరి విద్యాసాగర్, కోశాధికారి శ్రీనివాస్, ప్రెసిడెంట్ ఎలెక్ట్ పలివెల రవికుమార్, మాజీ ప్రెసిడెంట్లు మహాలక్ష్మి, యశోద రాంబాబు, రఫీ, మధు, జకరయ్య, నాగేశ్వరరావు, మునికేశవ్, సభ్యులు వైస్ ప్రెసిడెంట్ అజీమ్, విక్టోరియా, రాజశేఖర్, చలపతి, పాషా, ప్రసన్నకుమార్, సీతారామిరెడ్డి, సాంబశివరావు, శేషుకుమార్, రామకృష్ణ, వెంకటేశ్వరరావు, బాలు మహేంద్ర, మల్లికార్జునరావు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల అదుపులో బూత వైద్యుడు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



బూతవైద్యం చేస్తానని ఏజెన్సీలోని అమాయక ప్రజలను నమ్మించి వారి వద్ద నుంచి డబ్బులు వసూలు చేస్తున్న ఒక వ్యక్తిని దుమ్ముగూడెం పోలీసులు అదుపులోకి తీసుకుని శనివారం దుమ్ముగూడెం మేజిస్ట్రేట్ ముందు హాజరు పరిచారు. దుమ్ముగూడెం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భద్రాద్రికొత్తగూడెం జిల్లా దమ్మపేటకు చెందిన రేపల్లి తిరుపతి అనే వ్యక్తి దుమ్ముగూడెం మండలంలో కొంతకాలంగా తిరుగుతూ అమాయక ప్రజలను నమ్మించి బూతవైద్యం చేస్తానని, మీకు బూతం పట్టిందని, అట్టి భూతాన్నితరిమికొట్టేందుకు రూ.5వేలు ఖర్చు అవుతుందని నమ్మించి, వారి వద్ద నుంచి డబ్బులు వసూలు చేస్తున్నామని, కొన్ని రసాయనాలను వాడి ప్రజలను మోసం చేయడం ఇందులో భాగంగా పసుపుకు వాషింగ్‌సోడా కలిపి వచ్చే ఎరుపు రంగు ఆసరాగా తీసుకుని, మీ ఇంట్లో బూతం ఉందని భూతం వల్ల మీకు అనారోగ్యాలు వస్తాయని, వారిని నమ్మించి ప్రజల నుంచి డబ్బులు వసూలు చేయడం ప్రారంభించారు. సంతానం లేని వారిని, అనారోగ్యంగా ఉన్న వారిని గమనించి సంతానం కలిగేలా చేస్తానని, నమ్మించి వారి నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారు. అతని ప్రవర్తనపై అనుమానం వచ్చిన కొంతమంది దుమ్ముగూడెం పోలీసులకు సమాచారం ఇవ్వగా అట్టి వ్యక్తిని అదుపులోకి తీసుకుని పోలీసులు విచారించి బూత వైద్యుడిపై బైండోవర్ కేసు నమోదు చేసి దుమ్ముగూడెం మండలం మేజిస్ట్రేట్ తహసిల్దార్ ముందు శనివారం హాజరు పరిచినట్లు దుమ్ముగూడెం పోలీసులు తెలిపారు.

-అనుమానిత వ్యక్తులపై సమాచారం ఇవ్వండి

మండల ప్రజలు మూడ నమ్మకాలను, భూతవైద్యులను నమ్మవద్దని, అటువంటి అనుమానిత వ్యక్తులు ఎవరైన గ్రామాల్లో సంచరిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సీఐ అశోక్‌బాబు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# హాస్టల్స్‌లో హెల్త్‌క్యాంపులు

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 27 :
మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని ఎంజేపీటీబీసీ (బాలుర), టీజీటీడబ్ల్యూయుఆర్‌జేసీ(బాలికల) హాస్టల్స్‌లో హెల్త్‌క్యాంపులు నిర్వహించారు. విద్యార్థులకు డాక్టర్ శివకుమార్ వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కాచి, చల్లార్చిన లేదా శుభ్రమైన మంచినీటిని తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు రాంప్రసాద్, ఉమేష్, సుమ, సిబ్బంది వినయ్, వెంకటలక్ష్మి, సౌభాగ్య తదితరులు పాల్గొన్నారు.



# రామాలయంలో ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

నాగారం 27 ప్రభావార్త



నాగారం మండల పరిధిలోని శ్రీశ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయంలో శనివారం సూర్యాపేట దేవస్థానం ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలచార్యులు ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి పాలతో అభిషేకం చేసి పూలు పండ్లు పరమాన్నం నైవేద్యాలుగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆలయ అర్చకులు కూరేశం సంతోష్‌కుమార్ తదితరులు ఉన్నారు.

# మానవత్వంతో మూగజీవాన్ని కాపాడిక రిపోర్టర్

నాగారం 27 ప్రభావార్త



గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో గాయాలపాలై పత్తి చేనులో పడి ఉన్న మూగజీవం నక్కను శనివారం ఉదయం గుర్తించిన స్థానిక రిపోర్టర్ వంగూరి అంజి మానవత్వంతో ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించి వారు వచ్చేంత వరకు దానిని కాపాడి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మురళి, వాచ్ ఆఫీసర్ వెంకన్నకు నక్కను అప్పజెప్పారు. అనంతరం మూగజీవాన్ని సూర్యాపేటకు తరలించి శస్త్ర చికిత్స నిర్వహించినట్లు తెలిపారు. వారి వెంట పోలీస్ కానిస్టేబుల్స్ వీరన్న, ఎల్లయ్య, శేఖర్ తదితరులు ఉన్నారు

# రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్‌ను కలిసిన ఐఎన్‌టీయూసీ

సారపాక, ప్రభాతవార్త :
శనివారం భద్రాచలం శ్రీసీతా రామ చంద్రస్వామి వారి దర్శనార్థం వచ్చిన తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసా దను ఐఎన్‌టీయూసీ, మిత్రపక్షాల యూనియన్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసారు. ఆ సంఘ ప్రధాన కార్యదర్శి యారం పిచ్చిరెడ్డి ఇంట్లో సమావేశమై యూనియన్ కార్యక్రమాలు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు, కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ .. గత ప్రభుత్వం 10 సంవత్సరాలుగా రాష్ట్రంలోని కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలపెంచలేదని, ఈ విషయంలో వెంటనే వేతన పెంపు జీవో విడుదల చేయాలని, సారపాకలో వంద పడకల ఈఎస్ఐ ఆసుపత్రిని నిర్మించాలని కోరారు. ఈ సమావేశంలో ఐఎన్‌టీయూసీ రాష్ట్ర నాయకుడు మారం వెంకటేశ్వరరావు, అధ్యక్షుడు గోనె రామారావు, యూనియన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చిన చిట్‌ఫండ్స్

**-చిట్టి సభ్యులను ఇబ్బందులకు గురిచేస్తున్న యజమానులు**

**-చిట్టి ఎత్తుకున్నా నెలలు గడిచినా డబ్బులు ఇవ్వని వైనం**

**-కొన్ని కంపెనీలు కంపెనీ పేరు మీదనే చిట్టిలు రాసుకుంటున్నారు**

*మహబూబాబాద్,జూలై27,ప్రభాతవార్త*

జిల్లాలో చిట్‌ఫండ్స్ కంపెనీలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. మహబూబాబాద్ జిల్లాలో బజారుకు ఒక చిట్‌ఫండ్ కంపెనీ ఓపెన్ చేసి చిట్టి సబ్యులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. చిట్టి వేసేటప్పుడు కంపెనీ వారు సభ్యుని ఇంటికి పలుమార్లు తిరిగి చిట్టిలో చేర్చుకుంటున్నారు. చిట్టి సభ్యులు తమ అవసరాలైన పిల్లల చదువుల కొరకు, పెళ్లిళ్ల కొరకు, స్థలం కొనుగోలు తదితర అవసరాల నిమిత్తం చిట్టివేస్తారు. సభ్యులు తమ అవసరాల కోసం చిట్టి పాడిన అనంతరం అతనికి డబ్బులు ఇవ్వకుండా నానా కొర్రిలు పెడుతూ తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఎదో ఫంక్షన్ కొరకు చిట్టి తీసుకుంటే ఆ ఫంక్షన్ పూర్తి అయిపోయిన తర్వాత కూడా డబ్బులు అందడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిట్టిలో చేరుటప్పుడు ఒక మాట చేరిన తర్వాత మరోక మాట మాట్లాడుతున్నారని పలువురు సభ్యులు ఆరోపిస్తున్నారు. కొన్ని చిట్‌ఫండ్‌లు చిట్టి సభ్యులకు పాటపాడకుండా తమ చిట్‌ఫండ్ నుండి ఒకర్ని పాట పాడించి అవి కంపెనీకి




రాసుకుంటున్నారు. అదే చిట్టి సభ్యుడు పాడితే వెంటనే డబ్బులు ఇవ్వాల్సి వస్తుందని కంపెనీ పేరు అయితే చిట్టి పూర్తి అయిన తర్వాత చూడొచ్చు అనే దురుద్దేశ్యంతో చిట్టికంపెనీ యజమానులు కొంతమంది చిట్టి సభ్యులను మోసం చేస్తున్నారు. చిట్టి ఎత్తుకున్న సభ్యుడు జామీను పెట్టిన తర్వాత వారం పది రోజుల్లో ఇవ్వాల్సిన నిబంధన ఉండగా ఆ నిబంధనను తుంగలో తొక్కి మాకు డబ్బులు అంద లేదని వచ్చాక ఇస్తామని కుంటి సాకులు చెబుతూ కాలం వెల్లదీస్తున్నారని పలువురు సభ్యులు తీవ్రస్థాయిలో విమర్శిస్తున్నారు. అయితే కొన్ని చిట్‌ఫండ్ కంపెనీల యజమానులు తమ సొంత ప్రయోజనాల కొరకు వచ్చిన డబ్బులను తమ జల్సాల కొరకు వాడుకొని సభ్యులకు సరైన సమ యంలో డబ్బులు ఇవ్వకుండా తాము ఆడిందే ఆట పాడిందే పాట అన్న రీతిలో వ్యవహరిస్తున్నారని సభ్యులు ఆరోపిస్తున్నారు. కొన్ని చిట్‌ఫండ్‌లు చిట్టీ సభ్యులు పాట పాడి నెలలు గడిచినా వారికి డబ్బులు ఇవ్వకపోవడంతో పలు అనుమానాలకు తావిస్తుంది. ఇప్పటికైనా సంబందిత అధికారులు విచారణ చేపట్టి చిట్టీ పాట పాడిన సభ్యులకు సరైన సమయంలో డబ్బులు అందేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

# సిపిఆర్‌పై అవగాహన కలిగి ఉండాలి

**-జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి**

*మహబూబాబాద్,జూలై27,ప్రభాతవార్త*

మనిషికి అకస్మికంగా కార్డియాక్ అరెస్ట్ జరిగినప్పుడు చేయాల్సిన సిపిఆర్‌పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి అన్నారు. ప్రపంచ కార్డియోపల్మోనరి రిససిటేషన్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం స్థానిక నలంద డిగ్రీ కళాశాలలో కరస్పాండెంట్ డోలి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సులో వారు పాల్గొని మాట్లాడుతూ సడెన్ కార్డియాక్ అరెస్ట్ అనేది గుండె లయ అపక్రమంగా మారడం కారణంగా గుండె పనులు ఆకస్మికంగా కోల్పో వడంతో శ్వాస ఆగిపోతుందని అటువంటి వ్యక్తి స్పృహ కోల్పోతాడని తక్షణ నిర్వహణ లేనట్లైతే ఆకస్మికంగా గుండెపోటుతో మరణానికి






దారితీస్తుందన్నారు. వేగంగా సరైన వైద్య సంరక్షణ అందించడం వలన బ్రతికే అవకాశం ఉంటుందన్నారు. కార్డియోపల్మోనరి రిససిటేషన్ చాతి దగ్గర నొక్కడం, రెస్క్యూ శ్వాసలు ఒకదాని తర్వాత ఒకటి ఇవ్వాలని, ఇవి అత్యవసర వైద్య సేవలు అందే వరకు శరీరమంతా ఆక్సిజన్‌తో కూడిన రక్తాన్ని ప్రసరింపజేయడంలో సహాయపడుతుందని తెలిపారు. వాస్తవానికి కార్డియోపల్మోనరి రిససిటేషన్, డిఫిబ్రిలేషన్ త్వరగా ప్రారంభించడం వలన 50శాతం వరకు బ్రతికే అవకాశం రేటును మెరుగుపరుస్తుందని అధ్య యనాలు సూచిస్తున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో ప్రోగ్రాం అధికారి నాగేశ్వ ర్‌రావు, డాక్టర్ శ్రావణ్‌కుమార్, డిప్యూటి మాస్‌మీడియా అధికారి ప్రసాద్, ఇంచార్జ్ డిపిహెచ్‌ఎన్‌వో మంగమ్మ, సబ్‌యూనిట్ ఆఫిసర్ శ్రీనివాస్, ఎంపిహెచ్‌ఈవో రామకృష్ణ, కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రసాద్, రవి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్లపైనే పశువులు...బెంబేలెత్తుతున్న జనం

**-వాహనచోదకుల నానా ఇక్కట్లు**

**-యజమానులకు పశువులపై పట్టింపు లేదా?**

*పరకాల-ప్రభాతవార్త*

రోడ్లపైకి పశువులు నడుస్తుండడంతో జనం బెంబేలెత్తి పోతున్నారు. ముఖ్యంగా వాహనచోదకులు పడరాని పాట్లు పడుతున్నారు. రాత్రి ఉదయం వేళల్లో రోడ్లపై పశువులు పడుకొని ఉండడంతో ప్రజలు,వాహనచోదకులు ఇక్కట్లు పడుతున్న సంబంధిత అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని విమర్శలు ఉన్నాయి. ఆయా పశువుల యజమానులు పశువుల పట్ల అజాగ్ర త్తగగా ఉండకుండా ఎవరి పశువులను వారే జాగ్రత్తగా ఇండ్లలో కట్టిఎ సుకోకా, వదిలిపెట్టడంతో ఈ పరిస్థితి ఎదురైంది. పరకాల పట్టణ ప్రధాన రహదారి నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉంటుంది. ఈ రహదారిపై సుమారు 50ఆవులు, ఎద్దులు, చిన్న మగ, ఆడలేగలు (పశువులు) రాత్రి ఉదయం వేళల్లో పడుకొని ఉండడంతో ఇక్కడి జనం ఈ మార్గం ఉన్న వెళ్లే వాహనచోదకులు నానా పాట్లు పడుతున్నారు. ఈ పశువుల వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. డివిజన్ కేంద్రమైన పరకాల పురపాలక సంఘం పరిధిలో ప్రతి ఆదివారం వారసంత జరుగుతుండడంతో పగట వేలల్లో పశువులు కొట్లాడుకొని వ్యాపారులపై, జనంపై పడ్డ సంఘటనలు ఉన్నాయి. ఈ సంఘటనలో చిరు వ్యాపారులు, అవసరాల నిమిత్తం సంతకు వచ్చే జనంకు తీవ్రగాయాలు తగిలి ఆసుపత్రిపాలై ఆర్థికంగా నష్టపోయారు. ఈ పశువుల వల్ల మోటారు సైకిళ్లు, కార్లు, ఇతర వాహనాలు దెబ్బతిన్న సంఘటనలు ఉన్నాయి. సంతలోని చిరు వ్యాపారులపై వారి సరుకులపై పశువులు పోట్లాడుకోని పడడంతో ఆర్థికంగా నష్టపోయారు. గత కొన్నేళ్లుగా పశువుల వల్ల రోడ్లు ప్రమాదాలు జరిగి ఆర్థికంగా వాహాన చోదకులు తీవ్రంగా నష్టపోతూ వస్తున్నారు. ఈ మధ్యకాలంలో పదుల సంఖ్యలో పశువులు రోడ్లపై పగలు, రాత్రి వేళల్లో ఎక్కువడా పడుకొని ఉంటున్నాయి. కొన్ని పశువులు ఆకస్మాత్తుగగా రోడ్లపై రావడంతో రోడ్డు ప్రమాదాలు జరిగి వాహన చోదకులు, జనం నానా ఇబ్బందులు పడు తున్నారు. ఈ వ్యవహారంలో పట్టించుకునే నాదులే కరువయ్యారని ఆరోపణలు వస్తున్నాయి. ఇండ్లలో కట్టేసుకోవాలని వాహాచోదకులు కోరారు. యాజమానులు పట్టించుకోకపోవడంతో మెయిన్ రోడ్డులో కూర గాయల మార్కెట్లు, హోటల్లు, పండ్ల వ్యాపారులు పాడైవని వ్యర్థ పదార్థాలను రోడ్లపై పారబోస్తుంటారు. వాటిని తినేందుకు పశువులు ఎగబడుతుంటాయి. దీనివల్ల ట్రాఫిక్ సమస్యతో పాటు వాహనదారులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ వ్యవహారంలో సంబంధిత అధికారులు తగిన చొరవ చూపి రోడ్లపై ఉంటున్న పశువుల యజమానులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరారు.



## జవహార్ నవోదయలో ప్రవేశాలకు ఆహ్వానం

**దరఖాస్తులకు ఆఖరి తేది సెప్టెంబర్ 9**

*హనుమకొండ ఎడ్యుకేషన్, జులై 27, ప్రభాతవార్త :*

జవహార్ నవోదయ విద్యాలయ మామునూరు నందు విద్యా సంవత్సరంలో ప్రవేశం పొందుటకు ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోగల ప్రస్తుత విద్యాసంవత్సరంలో ఐదో తరగతి చదువుతున్న విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరుచున్నారు. దరఖాస్తులు స్వీకరించుటకు ఆఖరి తేదీ 16.09.2024 అభ్యర్థుల వయస్సు 01.05.2013 నుండి 31.07.2015 మధ్య జన్మించి ఉండాలి. మరియు ఉమ్మడి వరంగల్ జిల్లాలో 5వ తరగతి చదువుతూ ఉండవలెను. ప్రభత్వ / ప్రభుత్వ ఎయిడెడ్ / ప్రభుత్వ గుర్తింపు పొందిన / యన్.ఐ.ఓ.యస్. బి సర్టిఫికెట్ కోర్సు చదువుతున్న విద్యార్థులు అర్హులు. అర్హత కలిగిన విద్యార్థులు డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.నవోదయా.జిఓవి.ఇన్ వెబ్‌సైట్‌లలో తగిన వివరములు నింపి సమర్పించగలరు. అన్లైన్లో దరఖాస్తులు చేయు సమయమునందు అభ్యర్థి తల్లి / తండ్రి తప్పక వెంట ఉండవలెను. అభ్యర్థి పాస్ పోర్ట్ సైజు ఫోటో మరియు అభ్యర్థి సంతకములు స్కాన్ చేసి అప్‌లోడ్ చేయవలసి ఉంటుంది. విద్యార్థులు అప్లికేషను సమర్పించు సమయంలో వారి యొక్క 3వ, 4వ మరియు 5వ తరగతి విద్యా సంవత్సరములు మరియు పాఠశాల యొక్క వివరాలను సరి చూసుకొని ఖచ్చితమైన వివరాలను నింపవలసిందిగా శ్రీమతి బి.పూర్ణిమ, ప్రిన్సిపల్, జవహార్‌నవోదయ విద్యాలయ, వరంగల్ గారు పత్రికా ప్రక టనలో తెలియజేసినారు. ఇంతర వివరములకు / సహాయమునకు హెల్ప్ లైన్ సెంటర్ 0870-2556373, 7981017658, 9152925129 సంప్రదించగలరు.

## ర్యాగింగ్ నిషేధ చట్టంపై విద్యార్థులకు అవగాహన

*జనగామ టౌన్, జూలై 27 ప్రభాతవార్త :*




ర్యాగింగ్ నిషేధ చట్టంపై విద్యార్థిని విద్యార్థులకు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఇ.సుచరిత అవగాహన కల్పించారు. జిల్లా న్యాయసేవా అధికారి సంస్థ ఆధ్వర్యంలో శనివారం జనగామ జిల్లాకేంద్రంలోని ఏబీవీ జూనియర్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈసదస్సుకు ముఖ్యఅతిథిగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి హాజరై మాట్లాడుతూ ర్యాగింగ్ చేయడం చట్టరిత్యా నేరం అని, దానివలన పిల్లల భవిష్యత్ పాడవుతుందని తెలిపారు. ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడినట్లయితే వెంటనే కళాశాల ప్రిన్సిపాల్ లేదా లెక్చరర్లకు తెలియచేయాలన్నారు. అదేవిధంగా పోక్సో (ద ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రొం సెక్సువల్ అఫేన్సెస్ యాక్ట్ 2012)పై విద్యార్థినులకు వారి రక్షణపై అనేక రకాల ఉదాహరణలతో వివరంగా తెలియచేశారు. బాలికలు ఇంటికి వెళ్లేటప్పుడు వారిని ఎవరు అనుసరిస్తున్నారో తెలుసుకోవాలని, చుట్టుపక్కల వారిని పరిశీలించాలన్నారు. ఒంటరిగా దూరప్రయాణాలు చేస్తున్న సందర్భంలో చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. విద్యార్థులు ముఖ్యంగా చదువుపై శ్రద్ధచూపాలని, తల్లిదండ్రులు, పెద్దవారు, టీచర్లు అనుభవంతో చెప్పే సూచనలు, సలహాలు అన్నీకూడా మనమంచికే అని ఆలోచించాలని తెలియచేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె.కనకరాజు, అడ్వకేట్, చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ ఎం.రవీంద్ర, అడ్వకేట్, అసిస్టెంట్ డిఫెన్స్ కౌన్సిల్ ఇ.జోష్నా, అసిస్టెంట్ డిఫెన్స్ కౌన్సిల్ ఆర్.శ్రీహరి పాల్గొన్నారు.

## గురుకుల కళాశాల తనిఖీ చేసిన ఎంపిడివో

*పరకాల, జులై 27, ప్రభాతవార్త*

మండలంలోని మల్లక్కపేట బాలికల గురుకుల కళాశాలను ఎంపిడివో పెద్ది ఆంజనేయులు శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలో నెలకొన్న సమస్యలు, భోజన వసతిపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కళాశాలలో విద్యార్థులకు ఏర్పాటు చేస్తున్న వంటలను, కూరగాయలను పరిశీలించి పలు రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మెను ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలన్నారు. గురుకుల కళాశాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ గురుకుల కళాశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణవేణి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పాముల కాలం.. జర భద్రం

**పొంచి ఉన్న సర్పాల గండం**

**పల్లెలు, పంట పొలాల్లో భద్రం**

**అప్రమత్తంగా ఉండాలని వైద్యుల సూచన**

**బీబీనగర్, జూలై 27 ప్రభాతవార్త**

"బాబోయ్ పాము" అంటూ భయపడే రోజులొచ్చేశాయ్. వర్షాకాలంలో భూమి మొత్తం తడిసి పుట్టల్లో నీరు నిలవడంతో విష సర్పాలు బయట సంచరిస్తుంటాయి. పొలాల గట్ల వెంట, పంట చేను సమీపలంఒని ఇళ్లు, గుడిసెలు అన్ని వీటికి ఆవాసాలే. మనిషి ప్రాణాలు తీసే సర్పాల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిందే. ఇందుకు ముందస్తుగా కొన్ని రక్షణ చర్యలు తీసుకుంటే కొంత వరకు ముప్పు నుంచి బయట పడవచ్చు.

ఏటా పాము కాటుతో ఎక్కడో ఒక చోట చనిపోయే వారిని చూస్తుంటాం. ఎండా కాలంలో వ్యవసాయ పనులు ముగిశాక పంట చేలల్లోని గట్ల వెంట, బొరియలు, పుట్టల్లో ఇవి ఆవాసం చేసుకుంటాయి. నివాస గృహాలకు సమీపంలోని చెట్ల పొదల్లో, కట్టల వెంబడి కూడా ఉంటాయి. అయితే వర్షాకాలంలో పొలాలు మొత్తం బురదమయంగా మారడం, వీటి ఆవాసాల్లోకి నీరు చేరడంతో తప్పనిసరి పరిస్థితుల్లో వివిధ రకాల పాములు బయటికి వచ్చి పొడి బూమి వైపునకు వెళ్తాయి. ఈ క్రమంలోనే సమీపంలో ఇళ్ల లోకి వస్తాయి. కోళ్లు, ఎలుకలు సంచరించే గృహాల వైపు ఆహార వేటకు వెళ్తాయి. ఇంటి ఆవరణలో పడేసి ఉన్న వంట చెరకు, తట్టలు, బుట్టలు, బస్తాల చాటును ముడుచుకుని అదును కోసం వేచి చూస్తుంటాయి. ఇంటి చూరుల్లోకి చేరుతాయి. వాటి సమీపంలోకి మనుషులు వెళ్లి ఏదైనా పనులు చేస్తున్న క్రమంలో అవి కాటు వేస్తాయి. ఇక పంట చేలల్లో పనులు చేసే రైతులు, కూలీలు కడూఆ పాము కాటుకు గురి అవుతుంటారు. పచ్చికలు, కలుపు మొక్కల మాటున, గట్ల మీద, ఉండే పాముల సమీపంలోకి వెళ్లినప్పుడు వాటి మీద కాలు పడినప్పుడు కాటు వేస్తాయి. ఇలాంటి



ప్రమాదాల్లో అనేక మంది చనిపోయిన సంఘటనలున్నాయి.

**సర్పాల రకాలు, విష ప్రభావం ఇలా..**

విష సర్పాలు రెండు రకాలు ఉంటాయి. ఒకరకం న్యూరోటాక్సిన్ నాగుపాము, రెండో రకం హిమోటాక్సిన్ రక్తపెంజర. న్యూరో టాక్సిన్ రకం పాము కాటేస్తే చోటి నుంచి నురుగు వచ్చి శ్వాస ఆడక ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉంది. హిమోటాక్సిన్ రకం పాము కాటేస్తే శరీరంలోని రక్త నాలాలల్లోని కణజాలం నశించి కాటువేసిన భాగంలో వాపు వచ్చి క్రమంగా మృతి చెందే అవకాశం ఎక్కువగా ఉంది. నాగుపాము కాటేస్తే పది హేను సెకన్లల్లో విషం ఎక్కుతుంది. కట్ల పాము కాటేస్తే క్షణంలో రక్తంలోకి ఎక్కుతుంది. రక్త పెంజర కాటేస్తే రెండు గంటల తర్వాత విషం ఎక్కుతుంది. జెర్రిపోతు, నీరుకట్టె, వానపాములు కాటేసేత్త విష ప్రభావం ఉండదు.

**అప్రమత్తంగా ఉండాలి..**

కప్పలు, ఎలుకలు సంచారం ఉన్న ప్రదేశాల్లో పాముల సంచారం ఎక్కువగా ఉంటుంది. ఇంటి ఆవరణ పరిసరాల్లో నీటి నిల్వలు, పిచ్చి మొక్కలు లేకుండా చూసుకోవాలి. ఇల్లు కడిగిన తర్వాత నీళ్ల బయటకు వెళ్లే రంధ్రాలు రాత్రి సమయంలో గుడ్డలతో మూసివేయాలి. బయటకు వెళ్లే సమయంలో చెప్పులు లేదా షూ వేసుకోవాలి. రాత్రి సమయంలో చేనువద్దకు వెళ్తే చేతి కర్ర, టార్చిలైట్‌ను విధిగా తీసుకెళ్లాలి. ఇంట్లో పడుకునేటప్పుడు కప్పుకునే దుప్పట్లు బాగా దులపాలి. నవారు, నులక మంచాలను చిన్న కర్రతో కొట్టి అందులో ఏమి లేవని నిర్ధారించికున్న తర్వాతే వేసుకోవాలి.

**కాటేశాక ఆందోళన చెందితే ఇంకా ప్రమాదం..**

పాము కాటుకు గురైన వారు ఆందోళన చెందకుండా నిర్భయంగా ఉండాలి. భయపడితే గుండెపోటు వచ్చే అవకాశం ఉంటుందని వైద్యులు పేర్కొంటున్నారు. పాము కాటు వేసిన ప్రదేశంలో గట్టిగా కట్టుకట్టాలి. వెంటనే సమీపంలో ఉన్న వైద్యుల వద్దకు తీసుకెళ్లి చికిత్స చేయించాలి. విష పూరితమైన పాము కాటు వేస్తే శరీరం క్రమంగా నీలి రంగులోకి మారుతుంది. పాముకాటు వేసిన చోట నొప్పి, వాపు ఉంటుంది. కొందరికి పొక్కులు, దద్దుర్లు వస్తాయి. మరికొందరికి నోటి నుంచి నురగలు వస్తాయి. ఆయాసం వచ్చి శరీరమంతా చెమలటు పట్టి కోమాలోకి వెళ్తారు. అప్పుడు సాదారణం కంటే గుండె రెట్టింపు స్థాయిలో కొట్టుకుంటుంది. కచ్చితంగా ఆస్పత్రికి వెళ్లి వైద్యం చేయించుకోవాలి. నాటు వైద్యం పసర్లను నమ్మవద్దు.

**భయాందోళనకు గురికావొద్దు.. :**

**డా॥జి.శ్రావణ్‌కుమార్, కొండమడుగు పిహెచ్‌సి వైద్యాధికారి**



పాము కాటుకు గురైన వారు ఎలాంటి భయాందోళనకు గురి కావొద్దు. భయపడితే గుండెపోటు వచ్చే ప్రమాదం ఉంది. కాటు వేసిన వెంటనే కొందరు నాటు వైద్యులను ఆశ్రయించి ప్రాణాల మీదకు తెచ్చుకుంటారు. పాముకాటుకు గురైన వారు జాప్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలి. ఆరోగ్య కేంద్రంలో పాము కాటుకు మందులు అందుబాటులో ఉన్నాయి.

# చేనేతకు చేయూత కరువు

**డిజిటల్ ప్రింట్ వస్త్రాలతో కుదేలవుతున్న చేనేత**

**జిల్లాలో అత్యధిక జియో ట్యాగులు చండూరు మండలంలోనే**

**ఆదుకోని చేనేత మిత్ర త్రిఫ్ట్ పథకాలు,నేతపై ఆసక్తి చూపని యువత**

**ప్రభుత్వమే యారన్ డిపోలు ఏర్పాటు చేయాలి**

**చండూరు, 27జూలై, ప్రభాతవార్త:**



మానవాళికి వస్త్రాన్ని అందించిన నేతన్న బతుకులు నేడు ఆధునిక యంత్రాలతో పోటీ పడలేకు ఛిధ్రమవుతున్నాయి.మువ్వన్నెల జెండా నేసిన చేనేతకు నేడు చేయూత కరువైందని నేతన్నలు మనోవేధనకు గురవుతున్నారు.చేనేత గొప్పదనం గురించి ఉపన్యసించే రాజకీయ నాయకులు వారి జీవితాలను బాగు చేసే బాధ్యతనుండి మాత్రం తప్పుకుంటున్నారని నేతన్నలు ఆగ్రహిస్తున్నారు.మగ్గాల శబ్ధాలతో నాట్యం ఆడాల్సిన నేతన్నల విధులు చేతినిండా పనులు లేక నిశబ్దంతో రోధిస్తున్నాయి.ప్రభుత్వం ఆదుకోకపోతే భవిష్యత్తులో చేనేత వృత్తి శాశ్వతంగా కళతప్పిపోయే ప్రమాదం ఉందని కలత చెందుతున్నారు.ఉమ్మడి నల్లగొండ జిల్లాలో చండూరు డివిజన్‌లోనే సుమారు 2వేల మంది జియో టాగ్‌లు కలిగిన చేనేత కార్మికులు ఉండగా, సుమారు నాలుగు ఐదు వేలమంది వరకు కార్మికులు ఈ పనిపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు.వస్త్రాలను నేయడానికి ప్రభుత్వం గుంత మగ్గాల స్థానంలో మర మగ్గాలు నేత కార్మికులకు కొంత మేరకు అందిస్తున్నప్పటికీ ఆధునిక డిజిటల్ ప్రింట్ యంత్రాలకు పోటీగా కార్మికులు పని చేయలేకపోతున్నారు.కార్మికులకు యమపాశంలా మారిన డిజిటల్ ప్రింట్ వస్త్రాలను నిలిపివేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.కాగా గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన చేనేత మిత్ర త్రిఫ్ట్ పథకాన్ని కొనసాగించాలని,ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి నేటివరకు డబ్బులు జమ చేయకపోవడంతో కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.దీంతోపాటు త్రిఫ్ట్ పథకానికి సంబందించి బకాయిలు వెంటనేచెల్లించాలని నేతన్నలు డిమాండ్ చేస్తున్నారు. చేతినిండా పని లేక మూడు పూటలా పని ఉన్నా సరిపడ ఆదాయం లేక పిల్లలకు ఒక్కపూటకూడా కడుపునిండా తిండిపెట్టలేని కుంటుంబాలు చాలా ఉన్నాయి,పిల్లలను చదివించడానికి స్తోమత లేక గతనయంతరం లేక అదేపనిలో కొనసాగుతున్న కుటుంబాలు ఉన్నాయి.ఇలాంటి దుర్భర పరిస్థితిని ఎదుర్కొంటున్న చేనేత కుటుంబాలకు చెందిన యువత భవిష్యత్తుపై భరోసా లేక చేనేతపై ఆసక్తి చూపక ఇతర రంగాలవైపు ఆకర్షితులవుతున్నారు. దీంతో భవిష్యత్తులో చేనేత కళ అంతరించిపోయే ప్రమాదం ఉందని ఆంధోళన వ్యక్తం చేస్తున్నారు.చేనేత రంగం కొనసాగాలంటే రాష్ట్రంలో చేనేత కార్మికుల జీవితాలు భవిష్యత్తులో మెరుగుపడాలన్నా, చేనేత రంగం కొనసాగాలన్నా ప్రభుత్వమే సబ్సిడిపై ముడిసరుకు సప్లై చేయాలని కార్మికులు కోరుతు న్నారు.చేనేతకు సంబందించిన ముడి సరుకు,వస్త్రాలపై విధించిన 5శాతం జిఎస్టీ తక్షణమే తొలగించాలని,చేనేత రుణాలు మాఫీ చేయాలని, టెస్కో సంస్థను బలోపేతం చేయాలని,ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న పథకాలను కొనసాగించాలని చేనేత కార్మికులు కోరుతున్నారు.

**ప్రభుత్వమే యారన్ డిపోలను ఏర్పాటు చేయాలి:**

**..ఏలె శ్రీనివాసులు(చేనేత పరిరక్షణ సమితి కోకన్వీనర్)**

ప్రభుత్వమే రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో యారన్ డిపోలు ఏర్పాటు చేసి కార్మికులకు 50శాతం సబ్సిడీతో ముడిసరుకులు సప్లై చేయాలి.ప్రతి డివిజన్‌లో టెస్కో కేంద్రాలు ఏర్పాటు చేసి వస్త్రాలను విక్రయించి,చేనేత రంగాన్ని ఆదుకోవాలి.

**సంక్షోభం నుండి చేనేతలను కాపాడాలి:**

**..వంగరి శ్రీనివాసులు(మాజి సర్పంచ్ కొండాపురం,మండల టిడిపి నాయకులు**

ప్రభుత్వం చేనేత రంగానికి బడ్జెట్ కేటాయించకపోవడం బాధాకరం.మేధావులతో చర్చించి చేనేత రంగాన్ని సంక్షభం నుండి గట్టెక్కించాలి.ప్రతి చేనేత కార్మికునికి 3వేల రూపాయల యారన్ సబ్సిడీ చెల్లించాలి.రాష్ట్రంలో చేనేత కార్మికులందరికీ సబ్సీడీతో స్టాండ్ మగ్గాలు అందజేయాలి.60 సంవత్సరాలు పైబడి మరణించిన కార్మికులకు హ్యాండ్లూం కార్పోరేషన్ ద్వారా 5లక్షల రూపాయల బీమా అందజేయాలి.



# చౌటుప్పల్‌లో జూనియర్ సివిల్ కోర్టు కోసం సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి

**చౌటుప్పల్, జూలై 27 ప్రభాతవార్త**

చౌటుప్పల్ పట్టణంలో సీనియర్ సివిల్ జడ్జీ మంజూరు చేయాలని కోరుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డిలు సిఎం రేవంత్‌రెడ్డిని కోరారు. చౌటుప్పల్ బార్ అసోసియేషన్ ప్రతినిధులు ఎమ్మెల్యే, ఎంపీలతో కలిసి జిఓ నెం.50ని సవరించి చౌటుప్పల్‌లో జూనియర్ సివిల్ కోర్టు ఏర్పాటు చేయాలని విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ యాదాద్రి జిల్లా కేంద్రం కాకుండా జిల్లాలో చౌటుప్పల్ ఒక్కటే డివిజన్ కేంద్రంగా ఉందన్నారు. ప్రభుత్వం అన్ని రకాల కార్యాలయాలు ఇక్కడే ఉన్నాయని, జూనియర్ సివిల్ కోర్టు ఏర్పాటుకు 5 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని సైతం కేటాయించారన్నారు. చౌటుప్పల్ అన్ని రకాలుగా అర్హత కలిగి ఉందన్నారు. వెంటనే ఈ విషయంపై ప్రజలకు మెరుగైన న్యాయ సేవలు అందించే విధంగా కోర్టు ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవాలని కోరగా వెంటనే స్పందించిన సిఎం రేవంత్‌రెడ్డి లా సెక్రటరీతో ఫోన్‌లో మాట్లాడి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. కాగా ఇందుకు సహకరించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి బార్ అసోసియేషన్ ప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చాంబర్స్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, మాజీ ఎంపిపి తాడూరి వెంకట్‌రెడ్డి, మాజీ జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు పబ్బు రాజుతో పాటు చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి రాపోలు వేణు, ఉపాధ్యక్షులు తాడూరి పరమేష్, కోశాధికారి పడమటి జైపాల్‌రెడ్డి, లైబ్రరీ సెక్రటరీ నర్రి స్వామి, అల్లి స్వాతి, జంపాల శ్రీశైలం, పూర్వ అధ్యక్షులు ఎలమోని శ్రీనివాస్, బాల్యం వెంకటాచలపతి, వాకిటి నర్సింహారెడ్డి, సీనియర్ నాయ్యవాధులు ముత్యాల సత్తిరెడ్డి, పాల పరమేష్, సహాక కార్యదర్శి జిల్లా రమేష్, తడక మోహన్, నాగరాజు, ఎస్సార్ భిక్షపతి, భిక్షమయ్య, గంగదేవి రవీందర్, ఆకిటి రంగారెడ్డి, దేశబోయిన శ్రీశైలం, ఎండి.ఖయ్యూం పాషా, దాచెపల్లి చంద్రబాబు, రాఘవేందర్, జంగయ్య, జ్యోతి, కిరణ్, శశిధర్, శ్రీకాంత్, మల్లారెడ్డి తదితరులున్నారు.

# పోలీస్ శాఖపై ప్రజలకు ధృఢమైన విశ్వాసం కల్పించాలి

**-జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవర్**

**ప్రభాతవార్త ప్రతినిధి నల్గొండ జూలై 27:**



పోలీసు శాఖపై ప్రజలకు దృఢమైన విశ్వసం కల్పించాలని, డయల్ 100, సీఈఐఆర్ ప్రోటల్‌ల వినియోగం, సైబర్ హైజీన్‌ల గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాంతి భద్రతలు కాపాడటంలో, త్వరితగతిన పోలీసు సిబ్బంది స్పందించడంతో డయల్ 100 పాత్ర చాలా ముఖ్యమని, డయల్ 100 ద్వారా వచ్చిన కాల్స్‌కి సత్వరమే స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. సెల్ ఫోన్ పోగొట్టుకున్నా లేదా దొంగిలించబడిన వెంటనే సీఈఐఆర్ పోర్టల్‌లో ఇన్ఫర్మేషన్ అప్లోడ్ చేసి, సమర్ధవంతంగా వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు. సైబర్ హైజీన్ సైబర్ హ్యాకర్లు బారిన పడకుండా మొబైల్ ఫోన్లు, కంప్యూటర్లు, ఇతర పరికరాలు హ్యాక్ కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల భాగంగా వారి పరికరాలకు ప్రత్యేకమైన బలమైన పాస్ వర్డ్స్ పెట్టుకోవాలని, తరుచూ వాటిని మారుస్తూ ఉండాలి అన్నారు.